విప్లవ

16-31 అక్టోబరు, 1989
వెల రూ. 1-50

ప్రగతి కార్మికులందరి సమైక్య పక్ష పత్రిక



యోజన డైరీ

(20 సెప్టెంబరు-5 అక్టోబరు)

డి. పారిజాత

* శృంగేరీ శారదా మఠం 33 వ ప్రధాన పీఠాధిపతి శ్రీ జగద్గురు అభినవ విద్యా తీర్థస్వామి సెప్టెంబర్ 21 వ తేదీన మరణించారు. ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ కర్ణాటకలోని శృంగేరి వెళ్ళి ఆయనకు నివాళులు అర్పించారు.

* పూనే నుంచి హైదరాబాదు వస్తున్న వాయుదూత్ విమానం డోర్నియా సెప్టెంబర్ 23 వ తేదీ రాత్రి పూనే సమీపంలోని ఉజానీ రిజర్వాయర్‌లో కూలిపోయింది. ఈ దుర్ఘటనలో పదకొండు మంది మరణించారు.

* రసాయన ఆయుధాలను నిర్మూలించేందుకు సిద్ధంగా వున్నట్లు అమెరికా సెప్టెంబర్ 25 న ప్రకటించింది. అయితే సోవియట్ యూనియన్ కూడా ఈ రకమైన ఆయుధాలను నిర్మూలించాలని అమెరికా అంక్ష విధించింది. ఈ రకమైన ఆయుధాల నిర్మూలనకు ఒక అగ్రరాజ్యం సంసిద్ధత వ్యక్తం చేయడం ఇదే ప్రథమం.

* సుప్రసిద్ధ నేపథ్య గాయకుడు సంగీత దర్శకుడు హేమంత్ కుమార్ సెప్టెంబర్ 26 వ తేదీన మరణించారు. 1945 లో బెంగాలీ చిత్రం 'నేమయ్ సన్యాస్' ద్వారా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించిన హేమంత్ కుమార్ ముఖర్జీ 'ఆనంద్ మఠ్' చిత్రం ద్వారా నేపథ్య గాయకునిగా హిందీ చిత్ర రంగానికి పరిచయమయ్యారు.

* ఆంతరిక్షంలోని లక్ష్యాలను అంతరిక్షంనుంచే పేల్చివేసే సామర్థ్యంగల 'పృథ్వి' క్షిపణిని భారతదేశం సెప్టెంబర్ 27 వ తేదీన రెండోసారి విజయవంతంగా ప్రయోగించింది. హైదరాబాదులోని రక్షణ పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాల (డి ఆర్ డి ఎల్) రూపొందించిన ఈ క్షిపణిని శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ప్రయోగించారు. ఈ క్షిపణి 250 కిలోమీటర్ల దూరానగల లక్ష్యాలను కూడా ఛేదించవచ్చు.

* ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ సెప్టెంబర్ 28 వ తేదీన మరణించారు. దశాబ్దానికి పైగా ఫిలిప్పీన్స్ అధ్యక్షుడుగా వున్న మార్కోస్ 1986 లో పదవీచ్యుతుడై అమెరికాలోని హొనులూలు ద్వీపంలో ప్రవాస జీవితం గడిపారు. అజంచేతకు, అవినీతికి మారు పేరుగా ఖ్యాతిగాంచిన మార్కోస్‌పై అవినీతికి సంబంధించి క్రిమినల్ కేసులు కూడా దాఖలయ్యాయి.

* పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీమతి బేనజీర్ భుట్టో బంగ్లాదేశ్‌లో మూడు రోజుల పర్యటనకు అక్టోబర్ ఒకటో తేదీ ఢాకా చేరుకున్నారు. పదిహేనేళ్ళ సుదీర్ఘ కాలం తర్వాత ఒక పాకిస్తాన్ ప్రధాని బంగ్లాదేశ్‌లో పర్యటించడం ఇదే ప్రథమం.

* షార్జా, నెహ్రూ కప్ అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో భారత జట్టుకు కెప్టెన్‌గా శ్రీ కృష్ణమాచారి శ్రీకాంత్ ఎంపిక అయ్యారు.

* ప్రపంచములోని మొట్టమొదటి సూపర్ మినీ కంప్యూటర్‌ను భారతదేశం తయారుచేసింది. కేంద్ర ప్రణాళికా పథకాల అమలు శాఖ మంత్రి శ్రీ మాధవ్‌సింగ్ సోలంకి సెప్టెంబరు 28వ తేదీన దీనికి ప్రారంభోత్సవం చేశారు.

* దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో మన దేశంలో మొట్టమొదటి జలాంతర్గామి తయారు చేశారు. ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ సతీమణి శ్రీమతి సోనియాగాంధీ సెప్టెంబరు 30 వ తేదీన 'షల్కి,' అనే పేరుగల ఈ జలాంతర్గామిని అరేబియా సముద్ర జలాల్లోకి ప్రవేశపెట్టారు. పశ్చిమ జర్మనీకి చెందిన HDW సంస్థ సహకారంతో బొంబాయిలోని మెజగాన్ డాక్‌లో దీనిని తయారుచేశారు.

సంపుటి : 16

యోజన

సంచిక : 24

16-31 అక్టోబరు, 1989

ఈ సంచికలో

2 యోజన డైరీ

4 సంపాదకీయం : వ్యవసాయం ఓ పరిశ్రమ

5 భారతదేశంలోని ఖనిజాలు – ఖనిజ పరిశ్రమలు

7 భారత ప్రధాని గ్రామ సర్పంచులకు వ్రాసిన లేఖ

10 కథానిక : ఆ తల్లి కథ

13 పారిశ్రామిక భద్రత

15 భారతదేశ ఆర్థిక వ్యవస్థలో నల్లధనం ప్రభావం – ఒక పరిశీలన

18 పయోజన : "భారతదేశంలో గిరిజనులు – వారి స్థితిగతులు"

20 సంక్షేమ యోజన : ఆపదలో ఆలోచన

22 కూచిపూడి నాట్యము – శాస్త్రీయ లక్షణాలు

23 యోజన క్విజ్
మీకు తెలుసా ?

24 యోజన సమాచార్ :
నగర పాలిక

ప్రధాన సంపాదకుడు :
ఎన్. జడ్. హసన్

సంపాదకుడు :
మండలిక వెంకటేశ్వర్లు

సహాయ సంపాదకుడు :
వై. బుచ్చిరాజు

ఉప సంపాదకుడు :
ఎ. రాజేంద్రప్రసాద్

*

ప్రజాశీకలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందచేసేందుకు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, అస్సామీ, బెంగాలీ, తమిళం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, ఉర్దూ, పంజాబీ, కన్నడ భాషలలో వెలువడుతూన్న పక్షపత్రిక

*

ప్రజాశీకా సందేశం ప్రజలకు తెలియజేయడమే "యోజన" సంకల్పం.

అధికార దృక్పథాన్ని వ్యక్తపరచడానికి మాత్రమే ఇది పరిమితం కాలేదు.

*

చందా వివరాలు :

ఏడాదికి : రూ. 30
రెండేళ్ళకు : రూ. 54
మూడేళ్ళకు : రూ. 72
(లైబ్రరీలు, విద్యానంస్థలు, విద్యార్థులు, అధ్యాపకులకు 10% తగ్గింపు)

చిరునామా :

"యోజన" (తెలుగు)
ఫొటో ఆర్ట్ గ్యాలరీ వెనుక, పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్-500 004.

*

టెలిఫోన్ నెం : 236579

సంపాదకీయం :

వ్యవసాయం ఓ పరిశ్రమ

కోటివిద్యలు కూటికోసమే. దక్షిణాదివారికి వరి, ఉత్తరాదివారికి గోధుమ ప్రధాన ఆహారం. ఇవికాక జొన్నలు, చోళ్ళు, యవలు, సామలు, రాగులుకూడ ఆహారాన్ని సమకూరుస్తాయి, భారతీయులకి. ఇంతేకాక, పప్పుధాన్యాలుకూడా చాలా అవసరమయినట్టివే. మినుము, పెసర, కంది, శనగపంటలకూడా చాల ఆవశ్యకం. ఇటీవల కాలంలో బియ్యం వాడకం మిక్కుటంగా తయారయింది. నూనెగింజలు లేనట్లయితే వంట పూర్తిగా తయారు కాదు. ఆ ఉత్పత్తికి దోహదం చేస్తూనే వున్నారు రైతులు. గిట్టుబాటుధర ఏ సాగుకు అనుకూలమయితే ఆ వ్యవసాయం చేయడానికి రైతు ఇష్టపడతాడు. అయితే ఏనేలలో ఏపంట పండుతుందో కూడ తప్పనిసరిగ రైతు గమనించాలి. కాలానికి అనుగుణ్యంగా పంటల్ని పొలాల్లో మార్చాలి. నేల కూడ దేశంలో ఒక విధంగ లేదు. ఇసుక నేలల్లో వేరుశెనగ పండిస్తే, రేగడి నేలలో వరి, గోధుమ, చెరకు ఇత్యాదులు పండిస్తే నీరులేని మెట్టభూముల్లో జొన్న, చోళ్ళు, రాగి పండిస్తారు.

వ్యవసాయం ఆధునికమయింది. వర్షం లేదుకదా, అని రైతు నిరాశ జెందటం లేదు. ఎత్తిపోతల నీటి పథకాలను ఉపయోగించుకుని పంటలు పండిస్తున్నాడు. అంతేకాకుండా ఎలక్ట్రిక్ మోటార్లు, పంపుసెట్లు, రిగ్గులు, ఉపయోగించి నీరు సాధించి రైతులు ఎలాగో పంటల్ని పండిస్తున్నారు. వీటిని కొనుగోలు చేసుకొనేందుకు అవసరమయ్యే ఋణాలు, సబ్సిడీలు ప్రభుత్వ పరంగా రైతులకు లభిస్తున్నాయి. అవసరమయ్యే విద్యుచ్ఛక్తి, డీసిలు ఆయిలు మీద ప్రభుత్వం రాయితీలు ప్రకటిస్తోంది. మెట్టభూముల్లో నీటి ఎద్దడి అయితే, వున్న పొలాలకి నీరు సరఫరా చేసేందుకు ఓ నిర్దిష్ట పద్ధతిలో నీటి పారుదలశాఖ కృషి నల్పుతూంది. అందుకని ఈ కృషి అంతా వ్యవసాయానికి అవసరమే. పృధివ్యాపస్తేజో వాయురాకాశాలనే పర్యాయాలు కలిసివస్తేనే, పంటలు బాగా పండేది. అతివృష్టి అనావృష్టి సమస్యలు రైతుల్ని పీడించకుండా ఈ పంచభూతాత్మక సహకారం రైతులు ఎదురు చూస్తున్నారు.

వ్యవసాయానికి కావలసింది మొదటిగా మేలిరకం విత్తనాలు, 'కేళి' లేని విత్తనాలు జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేస్తుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో పరిశోధన జరిపిన పిమ్మట ఈ విత్తనాలు ఏ ఏ ప్రాంతంలోని ఏ యే నేలకు సరిపడతాయో గుర్తించి ఖరీఫ్ రబీ పంటకాలానికి వ్యవసాయ శాఖవారు సిఫారసు చేస్తారు. సిఫారసు చేయబడి, విక్రయం కానున్న విత్తనాల్లో, పొల్లు, తప్పడ విత్తనాలని ఏరివేసి నాణ్యమైన విత్తనాలను సంచులలో భద్రపరిచి, ప్రతి ప్రదేశంలోని వ్యవసాయ డిపోలకు అందిస్తారు. ఎరువులు, పురుగుమందులు, ప్రభుత్వరంగ పరిశ్రమల్లో, ప్రైవేటు రంగ పరిశ్రమల్లోను కూడ ఉత్పత్తి అవుతాయి. నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు ఏ మోతాదులో, ఏ నేలలో, ఏ విత్తనాలకి ఎలా వుపయోగించాలో, వ్యవసాయశాఖ ప్రదర్శన క్షేత్రాల్లో రైతులకు తెలియజెప్పే విధంగా ప్రదర్శిస్తారు కూడా. పురుగుమందులు ఆకు ముడత, మొవ్వు తెగులు, దోమని తట్టుకొనే విధంగా రూపొందించి రైతులకు సరఫరా చేయబడుతున్నాయి.

మనదేశంలో వ్యవసాయం ఆధునికీకరణం కావటానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొంటుంది. ఆధునిక వ్యవసాయ పనిముట్లు విత్తనం చల్లడానికి, వంట కోత కోయటానికి, ఎగర బోతకి, వీలుగా సృష్టింపబడుతున్నవి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంబిస్తే పంట దిగుబడి హెచ్చుగా వచ్చి రైతుకి సరిపడు ఆదాయం వస్తుంది. రైతాంగం ఆహారం కృషి సలిపి, జాతీయ కార్యక్రమంలో పాల్గొని అధికాహారోత్పత్తికి తోడ్పడుతున్నారు. అందువలననే, ఎన్ని ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, రైతాంగ కృషి వృధాపోక మనదేశంలో ఆహారధాన్యాల నెదుర్కొందుకు మిగులు ఆహార నిల్వలున్నాయి.

విద్యావంతులైన గ్రామీణులు ఈ వ్యవసాయాన్ని తమ దృష్టి పథంలో వుంచుకుని పంటల్ని ద్విగుణీకృతం చేయడానికి ప్రయత్నించాలి. ఉసర క్షేత్రాలను సైతం, ఆధునిక పద్ధతుల ద్వారా, నూతన పరికరాల ద్వారా, సాగుచేసి భూమిని వృధా పోనీయరాదు. తక్కువ నేలలో ఎక్కువ పంటని, తక్కువ పెట్టుబడిలో పండించే పద్ధతులను వినియోగించాలి. అందుకే సంకర విత్తనాలు, పురుగు ఆశ్రయించని విత్తనాలను, మువ్వు మరియు మెట్ట ప్రాంతాల్లో పండే విత్తనాలను, పరిశోధనాలయాల్లో తయారుచేస్తున్నారు. వీటి వాడకం, విద్యాధికులైనవారు, సంప్రదాయ వ్యవసాయం చేసే రైతాంగానికి బోధించాలి. మహాత్ముడు ఆశించిన గ్రామరాజ్యం రామరాజ్యం కావాలంటే గ్రామాలను, వ్యవసాయాన్ని అలక్ష్యం చేయరాదు. మన దేశంలోని 5 లక్షల 70 వేల గ్రామాలు ఆనాడు కళకళ లాడతాయి. ఆ కృషిలో భాగస్వాములను చేయుటకే, ఉన్నత పోటీ పరీక్షల్లో కూడ గ్రామీణ జీవితంలో అవగాహన వున్న వారికి ప్రాధాన్యం ఈయాలని అభిలషిస్తున్నారు. జన సమ్మర్దంగా వుండే పట్టణాలనుండి తిరిగి పల్లెలకు విద్యావంతులు, మేధావులు, తరలివస్తే, గ్రామాలు తమ పూర్వ వైభవాన్ని పొందగలవు. కృషితో నాస్తి దుర్భిక్షం ! *

- మండలీక వెంకటేశ్వర్లు

భారతదేశంలోని ఖనిజాలు-
ఖనిజ పరిశ్రమలు

ప్రొఫెసర్ వి. విద్యానాథ్

ఏదేశమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఖనిజ వనరులు చాలా ముఖ్యం. మనదేశంలో 1986 సంవత్సరంలో 9186 కోట్ల రూపాయలు విలువగల ఖనిజాలను ఉత్పత్తి చేశారు. అయితే ఈ ఉత్పత్తి విలువ 1948 సంవత్సరంలో 89 కోట్లు ఉంది. మొత్తం ఉత్పత్తి విలువలో 400 కోట్ల రూపాయలు విలువ గలవి మన రాష్ట్రంలో ఉత్పత్తి అయినాయి. మనదేశంలో ఇంచుమించు 100 రకాల ఖనిజాలు లభ్యమవుతున్నాయి. వీటిలో ముఖ్యమైనవి ఉత్పత్తి విలువ దృష్ట్యా పెట్రోలియమ్ చమురు, బొగ్గు, ఇనుప ఖనిజము, సున్నపురాయి, లిగ్నైట్, రాగి. వీటివిలువ మొత్తం ఖనిజాల విలువలో 96 శాతం ఉంది. ఈ ఖనిజాల ఉత్పత్తి దృష్ట్యా బాంబే హై ప్రాంతము, బీహార్, మధ్యప్రదేశ్, అస్సాం, గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముఖ్యమైనవి. వీటిలో ఉత్పత్తి అయ్యే ఖనిజాల విలువ, దేశంలో ఉత్పత్తి అయే ఖనిజాల మొత్తం విలువలో 87 శాతం ఉంది. ఖనిజ ఉత్పత్తిలో బీహార్ రాష్ట్రం ప్రధానమైనది. మాంగనీసు, అభ్రకము మొదలయిన ఇతర ఖనిజాలుకూడా మనదేశంలో ముఖ్యమైనవి.

ఇనుము :

ఇది ఆధునిక యంత్రయుగంలో ప్రముఖపాత్ర వహిస్తున్నది. ఆసియాఖండంలోకల్లా అత్యధిక ఉత్పత్తి మన దేశంలో జరుగుతున్నది. మనదేశంలో లభ్యమయే ఇనుప ఖనిజంలో ఇనుము పాలు ఎక్కువ ఉండడంవల్ల ఇది చాలా శ్రేష్టమైనది. ప్రపంచంలో దొరికే అతి శ్రేష్టమైన ఇనుప ఖనిజము నిల్వ మొత్తంలో, 6% శాతం మనదేశంలో దొరుకుతున్నది. ఈ ఖనిజము ఎక్కువగా బీహార్, ఒరిస్సా రాష్ట్రాలలో లభ్యమవుతున్నది. ఇవిగాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుకూడా ఎంచతగినవి. మనదేశంలో లభ్యమయే ఖనిజాన్ని ఉపయోగించి రూర్కేల, భిలాయి, దుర్గాపూర్, జమషడ్‌పూర్, భద్రావతి, మొదలయిన ప్రదేశాలందు ఇనుము, ఉక్కును తయారు చేస్తున్నారు. అయితే ఉత్పత్తి అవుతున్న ఖనిజంలో కొంత భాగాన్ని జపాన్ మొదలయిన విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

బొగ్గు :

పరిశ్రమలు, వ్యవసాయం, రవాణా గృహోపయోగ నిమిత్తం అనేక రంగాలలో అవసరమైన శక్తి ఎక్కువగా మనకు బొగ్గు నుండి లభిస్తోంది. ముఖ్యంగా రైల్వేలు, సిమెంటు ఇనుము, ఉక్కు పరిశ్రమలలో ఇది ఎక్కువగా వినియోగించ బడుతోంది. మనదేశంలో బొగ్గు గనులు ముఖ్యంగా మధ్యప్రదేశ్ ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్నాయి. 1987 సంవత్సరంలో 177 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. లిగ్నైట్‌లోసహా బొగ్గు నిల్వలు సుమారు 83 వేల మిలియన్ టన్నులు ఉంటాయని శాస్త్రజ్ఞుల అంచనా. దీనిలో ఇనుము, ఉక్కు పరిశ్రమకు పనికివచ్చేది ఇంచుమించు నాల్గవవంతు మాత్రమే ఉంది.

లిగ్నైట్‌కూడా మన దేశంలో లభ్యమవుతున్నది. 2000 మిలియన్ టన్నులు నిల్వగల లిగ్నైట్ మనదేశంలో ఉందని అంచనా వేశారు. ఇది తమిళనాడులో విరివిగా లభ్యమవుతున్నది.

మనదేశంలో దొరికే బొగ్గు అంత శ్రేష్టమైనదికాదు. బొగ్గులో బూడిదపాలు ఎక్కువగా ఉండడంవల్ల ఎక్కువ భాగం ఇనుము ఉక్కు పరిశ్రమకు పనికిరాదు.

పెట్రోలియమ్ :

మనదేశంలో 1987-లో 30 మిలియన్ టన్నుల పెట్రోలియమ్ చమురు ఉత్పత్తి మాత్రమే ఉంది. ఈ ఉత్పత్తి 1966 సంవత్సరంలో 8.5 మిలియన్ టన్నులు ఉంది. ఇది ముఖ్యంగా

రవాణా సౌకర్య వాహనాలకు ఉపయోగపడుతున్నది. ఈ చమురు నుండి లభ్యమయే పదార్థాలు సింథటిక్ రబ్బరు, సిమ్మెంట్సు మొదలయిన అనేక పరిశ్రమలలోకూడా ఉపయోగ పడుతున్నాయి. ఈ చమురు ఎక్కువగా అస్సాంలో డిగ్బాయి, గుజరాత్‌లో అంకలేశ్వర్ ప్రాంతాలలో ఎక్కువగా లభిస్తోంది. ఇటీగాక మేఘాలయ, త్రిపుర, మణిపూర్, మిజోరామ్‌లలోను తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తీరప్రాంతాలలోను పశ్చిమ తీరాన్న కాంబే, బొంబెహై ప్రాంతాలందును ఇది లభిస్తోంది.

మనదేశంలో ఉత్పత్తి అయే పెట్రోలియమ్ మన అవసరా లకు సరిపోవడంలేదు. అందువల్ల ఇరాన్, ఇరాక్, సౌదీఅరేబియా మొదలయిన దేశాలనుండి దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశంలో 6000 మిలియన్ టన్నుల చమురు నిల్వలు ఉన్నాయని కొంతమంది శాస్త్రజ్ఞుల అంచనా.

పెట్రోలియమ్ చమురు ఆధ్రి కర్మాగారాలు చాలా రాష్ట్రా లలో ఉన్నాయి. పెట్రోలు, వంటగ్యాస్, డీసిల్, కిరసనాయిలు మొదలయినవి ఈ చమురునుండి లభిస్తున్నాయి. పెయింట్ రంగులు, వార్నిషులు, బెంజిన్, పారఫిన్ మొదలయిన తయా రీలో ఈ చమురునుండి లభ్యమయే పదార్థాలను వాడుతున్నారు.

పెట్రోలుతోపాటు సహజ వాయువుకూడా ముఖ్యంగా అస్సాం, ఆంధ్రప్రదేశ్‌లలో లభిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా గోదావరిబెల్టా ప్రాంతంలో సహజ వాయువు, చమురు లభ్య మవుతున్నాయి.

మాంగనీస్ :

మాంగనీస్ ఉత్పత్తిలో భారతదేశానికికూడా ప్రాధాన్యత ఉంది. ఈ ఖనిజాన్ని ఇనుము ఉక్కు పరిశ్రమలలోను, పింగాణీ, ఎనామిల్, పొటాషియమ్ పెర్మాంగ్‌నేట్ తయారీ మొదలయిన అనేక పరిశ్రమలలోను వినియోగిస్తారు. 1987 సంవత్సరంలో 12.75 లక్షల టన్నులు ఉత్పత్తి అయింది. ఈ ఖనిజ ఉత్పత్తిలో మనదేశం రష్యా ఘనా దేశాల తరువాత మూడవ స్థానాన్ని పొందింది. ఇది మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్ మహారాష్ట్రాలలో ఎక్కువగా లభిస్తోంది. మధ్యప్రదే శ్‌లో లభ్యమయేది చాలా శ్రేష్టమైనది. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో లభిస్తోంది. ఈ ఖనిజ నిల్వలు 187 మిలియన్ టన్నులు ఉంటాయని అంచనా వేశారు. జపాన్, అ॥సం॥రా, యు॥కె, ఫ్రాన్సు మొదలయిన దేశాలకు ఈ ఖనిజాన్ని ఎగుమతి చేస్తున్నారు. ఈ ఖనిజ ఉత్పత్తి 1971 సంవత్సరంనుంచి తగ్గుతూ ఉంది. దీనికి ఈ ఖనిజంలో కాన్యశపుపాలు ఉండటం ఒక ముఖ్య కారణం. అటిగాక బ్రెజిల్ ఆస్ట్రేలియా జపాన్ దేశాలుకూడా ఎగుమతిలో పోటీకిరావటం మరో కారణం.

అభ్రకం :

అభ్రకాన్ని ఎక్కువగా విద్యుత్ పరికరాల ఉత్పత్తిలో వినియోగిస్తారు. రంగులు, భాడిన్య రబ్బరు, గోడలకు అంటించే కాగితాలు మొదలయిన పరిశ్రమలలోకూడా దీనిని ఉపయో గిస్తారు. 1987 సంవత్సరంలో దీని ఉత్పత్తి 4 వేల టన్నులు ఇది ముఖ్యంగా బీహార్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలో లభ్యమవు తోంది. తమిళనాడు, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కూడా ఇది దొరుకుతోంది. ప్రపంచంలో ఉత్పత్తి అయే అభ్ర కంలో నూటికి 85 వంతులు భారత దేశంలోనే ఉత్పత్తి అవు తోంది. ఉత్పత్తి ఆయేదాంట్లో చాలా భాగాన్ని యు॥కె, అ॥సం॥రా మొదలయిన దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. 1987 సంవత్స రంలో ఉత్పత్తి 1991లో అయిన దాంతో పోల్చిచూస్తే సగంకంటె తక్కువగా ఉంది. సింథటిక్ అభ్రకం ఉత్పత్తి అనేక దేశాలలో జరగడమే దీనికి ముఖ్యకారణం.

సున్నపురాయి :

సున్నపురాయి మనదేశంలో ముఖ్యంగా సిమెంటు తయా రీలో ఎక్కువగా వినియోగించబడుతోంది. కాల్షియమ్ కార్బైడ్, బ్లీచింగ్ పౌడరు, రబ్బరు, గాజు, పరిశ్రమలలోకూడా దీనిని ఉపయోగిస్తారు. 1987 సంవత్సరంలో 51 మిలియన్ టన్నులు ఉత్పత్తి అయింది. ఈఖనిజపు నిల్వలు 52వేలమిలియన్ టన్నులు ఉంటాయని అంచనా వేశారు. మనదేశంలో మధ్యప్రదేశ్, తమిళ నాడు, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, రాజస్థాన్ రాష్ట్రాలలో విరివిగా లభిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో 1987 నాటికి 30 సిమెంటు పరిశ్రమలు నెలకొల్పబడినాయి.

రాగిఖనిజం :

ఇదికూడా ఇనుప ఖనిజంలాగనే చాలా ఉపయోగమైనది. దీనిని ముఖ్యంగా విద్యుత్ టెలిఫోన్ పరిశ్రమలలో వాడతారు. స్టెయిన్‌లెస్ స్టీలు మొదలయిన ఇతర పరిశ్రమలలోకూడా దీనిని ఉపయోగిస్తారు. దీనిఉత్పత్తి 1987 సంవత్సరంలో 55 మిలియన్ టన్నులు ఉంది. నిల్వలు 100 మిలియన్ టన్నులు ఉంటాయని అంచనా. బీహార్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళ నాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇది లభిస్తోంది. అయితే మన దేశంలో లభ్యమయే రాగి మన అవసరాలకు సరిపోకపోవడం వలూలాన్ని అ॥సం॥రా, కెనడా, జపాన్ మొదలయిన ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో 7 మిలియన్ టన్నుల రాగి ఉందని అంచనా వేశారు. ఇందులో నూటికి 85 వంతులు గుంటూరు జిల్లాలోని అగ్ని గుండాల ప్రాంతంలో దొరుకుతోంది.

ఖనిజ సంపద మనదేశంలో ఎక్కువగా ఉన్నప్పటికి వినియోగం దానికి తగినట్టుగా లేదు. అందువల్ల ఖనిజ పరిశ్ర మలు ఇంకా ఎక్కువగా నెలకొల్పవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

*

భారత ప్రధానిగారిమ సర్పంచులకు ప్రాసిన లేఖ



సెప్టెంబరు 8, 1989.

ప్రియమైన మిత్రమా

గత కొద్ది నెలలుగా నా ఆలోచనలలో మీరే మెదులు తున్నారు.

మీ పంచాయితీ పరిధిలోనున్న గ్రామాల వ్యవహారాలను చూసేందుకు, మిమ్మల్ని, మీలోటి పంచ్‌లను ప్రజలు ఎన్ను కున్నారు. కాని దురదృష్టవశాత్తూ నిర్వహించడానికి తగినన్ని కార్యక్రమాలనుగాని, వాటి నిర్వహణకు తగినంతగా డబ్బుగాని, ప్రజల కోరికలను నెరవేర్చడానికి స్థానిక పరిపాలనకవసరమైన అధికారాన్నిగాని, మీకివ్వటం జరగలేదు.

గ్రామాలలో ప్రజాస్వామ్యం బలంగా లేకపోతే, మన ప్రజాస్వామ్యం బలంగా ఉండలేదు. గ్రామాల అభివృద్ధి కోసం పంచాయితీలకు బాధ్యతనిచ్చి, ఆ గ్రామాలలోనే నివసిస్తున్న ప్రజలు న్యాయంగా పాల్గొనకపోతే, దేశంలో అభివృద్ధి అంటూ ఉండదు.

ప్రజా వాణికి అనలైన ప్రాముఖ్యత నిచ్చేందుకు, అనలైన అధికారాన్ని, బాధ్యతలను పంచాయితీలకిచ్చేందుకు, పార్లమెం టులో పంచాయితీరాజ్ బిల్లును నేను ప్రవేశ పెట్టాను. ఈ బిల్లును ఆమోదించిన అనంతరం పంచాయితీలలో ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణం, ఆధునిక దేశానికి మహోన్నత దస్తావేజుగా మన రాజ్యాంగంలో చిరస్థాయిగా నిలచిపోతాయి.

అప్పుడు మీ చేతులనుండి ప్రజాస్వామ్యాన్ని ఎవ్వరూ తీసుకోలేరు. మీ పంచాయితీని ఏకపక్షంగా ఎవ్వరూ నిరోధించ డంగాని, రద్దుచేయ్యతంగాని చేయలేరు. ఎవ్వరూకూడా మీకు అప్పజెప్పిన అధికారాలను, బాధ్యతలను మరియు డబ్బును తీసు కునే ప్రవ క్తిలేదు. పంచాయితీలో మూడింట రెండు వంతుల మద్ద తును కోల్పోతేతప్ప, ఎన్నికైన మిమ్మల్ని మీ పదవినుండి తొల గించే ప్రవ క్తిలేదు.

పంచాయితీరాజ్ బిల్లులోని ముఖ్యమైన అంశాలు :

అ. నాగాలాండ్, మిజోరమ్ రాష్ట్రాలను మినహాయించి అన్ని రాష్ట్రాలలో గ్రామ, బ్లాక్, జిల్లాస్థాయిలలో పంచాయితీ లను ఏర్పాటు చేయటం జరుగుతుంది.

1. అయితే, మణిపూర్, సిక్కిమ్‌లలో బ్లాక్ పంచాయితీ లను ఏర్పాటు చేయటంలేదు.

ఆ. పంచాయితీల మూడు స్థాయిలలోను అన్ని స్థానా లను ప్రత్యక్ష ఎన్నికద్వారా పూరించటం జరుగుతుంది.

ఇ. బ్లాక్ పంచాయితీ లేక జిల్లా పంచాయితీలలో ఎం.పిలు, ఎం.ఎల్.ఎలు సభ్యులు కావచ్చును. కాని వారికి ఓటు హక్కులు ఉండవు. గ్రామ పంచాయితీ అధ్యక్షుడు బ్లాక్ పంచా యితీ సభ్యునిగాను, బ్లాక్ పంచాయితీ అధ్యక్షుడు జిల్లా పంచా యితీ సభ్యునిగా కావచ్చును. కాని వారికి ఓటుహక్కు ఉండదు.

ఈ. జనాభాలో తమ వంతుకు తగినట్లుగా, షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు అన్ని పంచాయితీలలో స్థానాలు కేటాయించబడతాయి. మరియు 30 శాతం స్థానాలు స్త్రీలకు

కేటాయించబడతాయి. షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలకు కేటాయింపబడిన స్థానాలలోకూడా 30 శాతం స్త్రీలకు కేటాయింపబడతాయని గ్రహించదగిన అంశం.

ఉ. ప్రతీ పంచాయితీ 5 సంవత్సరాలు అధికారంలో ఉండబడును. ఏ కారణం చేతనైనా పంచాయితీని రద్దుచేసిన ప్పుడు పంచాయితీని పునర్దటితం చేసేందుకు ఆరు నెలల లోప టగా ఎన్నికలను తప్పకుండా నిర్వహించాలి. ఆ విధంగా పునర్ టించిన పంచాయితీ, ఆ 5 సంవత్సరాలలో మిగిలియున్న కాలం లోనే అధికారంలో ఉంటుంది. ఈ విధంగా అన్ని పంచాయితీ లకు గ్రామ, బ్లాక్, జిల్లాస్థాయిలో ఎన్నికలు 5 సంవత్సరాలకు ఒకేసారి జరపబడతాయి.

ఊ. అన్ని స్థాయిలలో పంచాయితీ ఎన్నికలను, ఎన్ని కల సంఘం పర్యవేక్షణ చేస్తుంది.

ఋ. పంచాయితీలకు ఆర్థిక వికాసం, సామాజిక న్యాయం కలగజేసేందుకు పథకాలను రూపొందించడానికి నిర్దిష్టమైన బాధ్య తలు అప్పగింపబడతాయి.

ఏ. అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో ముఖ్య మైన బాధ్యత పంచాయితీలకు అప్పగించబడుతుంది.

ఐ. తమ పనులను నిర్వహించేందుకుగాను తగినంతగా నిధులను పంచాయితీలు అందుకుంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే గ్రాంట్లు వాటి నిధులకు ముఖ్యమైన ఆధారమూలమైనప్పటికీ, కొన్ని పన్నులద్వారా వచ్చే రాబడినికూడా రాష్ట్రాలు వాటికి అప్పగించగలవని ఆశిస్తున్నాం. కొన్ని సందర్భాలలో పన్నులను వసూలుచేసి తద్వారా వచ్చిన రాబడిని తమ కార్యార్థం ఉంచుకో వడానికి, పంచాయితీలకు అనుమతి లభిస్తుంది.

ఒ. ప్రతి రాష్ట్రంలోను పంచాయితీలను ఆర్థికంగా బలపర్చడానికి వీలుగా సూత్రాలను నిర్ణయించేందుకు ఒక ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమీషను) ఏర్పాటు చేయబడును.

ఓ. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంచాయితీలు తమ అకౌంట్లను సక్రమంగా నిర్వహించేందుకు వీలుగా పాటింపవలసిన పద్ధతులను నిర్ణయిస్తారు.

మేము ఏ కారణాలవలన రాజ్యాంగాన్ని సవరించడానికి నిశ్చయించుకున్నదీ, తద్వారా ఏ లక్ష్యాలను సాధించదలచు కున్నదీ, మీరు అర్థం చేసుకోవడానికి నేను పార్లమెంటులో చేసిన ప్రకటన మీకు సహాయకారి కాగలదని దాని ప్రతులను దీనితో జతపరుస్తున్నాను.

మిమ్మల్ని మీ పంచాయితీ సమావేశాన్ని ఏర్పాటుచేసి, పంచాయితీరాజ్ బిల్లులోని ముఖ్యమైన అంశాలను అందరు సభ్యు లకు వివరించి చెప్పవలసిందిగా కోరుతున్నాను. అటు తర్వాత గ్రామ సభా సమావేశాన్ని ఏర్పాటుచేసి మీ పంచాయితీలోనున్న గ్రామాలలో నివసిస్తున్న వయోజనులైన స్త్రీ, పురుషులందరికీ, ఈ విషయాలనన్నింటిని వివరించమని అభ్యర్థిస్తున్నాను.

ఈ సమావేశానికి షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల వారి నందరినీ ఆహ్వానించటం అతి ముఖ్యం. అలాకాకుండా పంచా యితీలోని వయోజన స్త్రీలందరినీకూడా దీనిలో పాల్గొనేట్లుగా మీరు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి. దీనిని నేను అంతగా నొక్కి చెప్పటానికి కారణం ఏమనగా పంచాయితీరాజ్ బిల్లు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు ప్రతీ పంచాయితీలోను మొత్తం జనాభాలో తమ వంతుకు తగినట్లుగా ప్రాతినిధ్యాన్ని, మరియు స్త్రీలకు 30 శాతం కేటాయింపును కలిగిస్తున్న సంగతి మీకు తెలుసున్న విషయమే. అందుచేత మీ కార్యక్రమాలలో స్త్రీలను, బలహీన వర్గాలను తప్పకుండా పాల్గొనేట్లుగా చూడాలి.

అదే గ్రామ సభా సమావేశంలో, జవహర్‌రోజ్‌గార్ యోజనకు సంబంధించిన వివరాలను ప్రతి ఒక్కరికి వివరించి, చెప్పవలసిందిగా కోరుతున్నాను. కొన్నిచోట్ల జవహర్‌రోజ్‌గార్ యోజన ఈ ఒక్క సంవత్సరం మాత్రమే ఉండగలదనీ, ఎన్నికల తర్వాత దానిని నిలిపివేయటం జరుగుతుందనే అపోహలు సృష్టిం న్నారు. ఇది పచ్చి అబద్ధం. జవహర్ రోజ్‌గార్ యోజన శాశ్వతమైన కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు ప్రతి సంవత్సరం అందజేయబడును.

జవహర్‌రోజ్‌గార్ యోజనను గురించి గ్రామ సభలో వివరించేటప్పుడు, ఈ దిగువ అంశములను ముఖ్యంగా నొక్కి చెప్పండి :

1. జవహర్‌రోజ్‌గార్ యోజన నిమిత్తం కేటాయించిన నిధులలో, కేంద్ర ప్రభుత్వం 80 శాతాన్ని భరిస్తుంది.

2. 20 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చ గలదనే మా విశ్వాసం.

3. జవహర్‌రోజ్‌గార్ యోజన క్రింద కేంద్ర ప్రభు త్వం వాటా రెండు విడతలలో మీ గ్రామ పంచాయితీకి పంప బడును.

అ. మొదటి విడత మొత్తం మీకు అప్పుడే చేరిఉండాలి.

ఆ. రెండవ విడత మొత్తం మీకు సెప్టెంబరులో చేరును.

4. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాను కేంద్ర ప్రభుత్వం తమ వంతు మొత్తాన్ని విడుదల చేసిన ప్రకారం గ్రామ పంచా యితీలకు అందజేస్తుందని ఆశిస్తున్నాం.

5. జవహర్‌రోజ్‌గార్ యోజన నిధులు ప్రత్యేకబ్యాంకు ఖాతాలో లేక పోస్టల్ సేవింగ్సు ఖాతాలో పెట్టబడును. వాటిని మీరు, మరోవ్యక్తి, పంచ్‌గాని లేక పంచాయితీ కార్యదర్శిగాని సంయుక్తంగా నిర్వహిస్తారు.

6. ఈ డబ్బును మొత్తం గ్రామానికి లాభం కలిగించేది మరియు గ్రామానికి చెందిన పేద ప్రజలకు ఉపాధి కల్పించే ఏ పథకంలోనైనా ఉపయోగించవచ్చును.

7. జవహర్ రోజ్‌గార్ యోజన డబ్బును ఏ పథకాలపై ఖర్చుపెట్టాలనే విషయాన్ని పంచాయితీ మాత్రమే నిర్ణయిస్తున్నది. అయితే కార్మికులకిచ్చే కూలిగా దీనిలో కనీసం 50 శాతం ఖర్చుపెట్టాలి. ఏ కంట్రాక్టర్లనుకూడా నియమించకూడదు మీరు ఆలోచించదగిన పథకాలు ఈ విధంగా ఉండవచ్చు:

అ. రోడ్ల నిర్మాణం లేక

ఆ. స్కూలు భవనాల నిర్మాణం లేక

ఇ. గ్రామాలలో మంచినీటి బావుల త్రవ్వకం లేక

ఈ. మొక్కలను నాటటం లేక

ఉ. ఒక చిన్నపాటి సేద్యపు నీటి పథకం లేక

ఊ. చెరువుల పునరుద్ధరణ లేక

ఎ. కాలువలను శుభ్రంచేయటం, మరమ్మత్తుచేయటం లేక

ఏ. భూ సంరక్షణ లేక

ఐ. మొత్తం గ్రామానికి, ముఖ్యంగా పేదలకు లభించే ఏ ఇతర పథకమైనా జవహర్ రోజ్‌గార్ యోజనా డబ్బుని ఏ పథకాలపై ఖర్చుపెట్టాలనే విషయం నిర్ణయించే అర్హత ఒక్క పంచాయితికి మాత్రమేనని మరీ నొక్కి చెబుతున్నాను.

8. అయితే చాలా ముఖ్యమైన మరో అంశం, పంచాయితీలోని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు ప్రత్యేకంగా లాభం పొందే కనీసం ఒక పథకాన్నైనా చేపట్టాలి. దీనికోసం మీరు ఆలోచించదగిన కొన్ని పథకాలు :

అ. హరిజన, ఆదివాసీ రైతుల కొరకు సేద్యపు నీటి బావులు లేక

ఆ. హరిజన, ఆదివాసీ బస్తీలలో త్రాగునీటిబావులు లేక

ఇ. హరిజన, ఆదివాసీ సముదాయ స్థలాలు లేక

ఈ. హరిజన, ఆదివాసీల ఇండ్ల నిర్మాణం లేక

ఉ. హరిజన, ఆదివాసీ ప్రాంతాలలో పారిశుభ్రతా పని లేక

ఊ. పంచాయితీలోని షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలకు ప్రత్యేకంగా లాభించే మరి ఏ ఇతర పథకమైనా.

9. ఏ పథకాలను చేపట్టాలో పంచాయితీ, గ్రామసభలు నిశ్చయించిన తర్వాత పంచాయితీ అధ్యక్షుడు ఈ పథకాన్ని బ్లాక్, తాలూకా లేక తహసీలు సమితికి తీసుకువెళ్ళి ఆ పథకాలకుగాను సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతిని పొందాలి. 2 వారాలలో పంచాయితీ సమితులు అట్టి అనుమతినీయవలసిందిగా ఆదేశాలు ఇవ్వబడినవి. ఆ విధంగా కానియెడల, గ్రామ పంచాయితీలు తమ పనిని మొదలుపెట్టవచ్చు.

10. పథకాలకు ఆమోదం లభించిన తర్వాత ఆ పథకాలకు సంబంధించిన అన్ని వివరాలను నోటీసు బోర్డుపై వ్రాసి, దానిని గ్రామ పంచాయితీ భవనం బయటి గోడపై వ్రేలాడించాలి.

11. పనిలోని వ్యక్తుల వివరాలు, వారికి చెల్లించిన డబ్బులో సహా, అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన అన్ని వివరాలుగల నోటీసు బోర్డుని గ్రామ పంచాయితీ భవనం బయటి గోడపై వ్రేలాడించాలి.

అ. మస్టర్‌రోల్‌ను ఎప్పటికప్పుడు తీసుకుంటూ, దానిని గ్రామంలో ఎవరికైనా తనిఖీ చేసేందుకు సిద్ధంగా ఉంచాలి.

ఆ. నిర్ధారింపబడిన కనీస కూలిని తప్పకుండా చెల్లించాలి.

ఇ. కనీసం వారానికొకసారియైనా కూలిని చెల్లించాలి.

12. అమలు చేస్తూన్న పథకాలను పర్యవేక్షించేందుకు వీలుగా ఒక సంఘాన్ని పంచాయితీ ఏర్పరచాలి. తమ పిర్యాదులను, సలహాలను, అనుమానాలను గ్రామ ప్రజలు ఆ సంఘ నభ్యుల దృష్టికి తెచ్చేటట్లుగా గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలి.

గ్రామ సభ సమావేశంలో అనేక ప్రశ్నలను అడగటం జరుగుతుంది. వీటిలో చాలా వాటికి జవాబులను మీఅంతట మీరే తేలికగా చెప్పగలరు. ఇతర వివరాలు అవసరమైనప్పుడు మా దృష్టికి తెచ్చి, సూచనలు పొందవచ్చును.

గ్రామసభ సమావేశం తర్వాత చర్చలు ఏ విధంగా జరిగాయి, మరియు ఏ విధంగా అభిప్రాయాలు వ్యక్తపరిచారో అన్న వాటిని గురించి వెంటనే నాకు తెలియపరచవలసిందిగా కోరుతున్నాను.

ప్రజాస్వామ్యంలో ఒక సాహసిక అభివృద్ధి యాత్రను అట్టడుగు స్థాయినుంచి మనం అందరం కలసి ప్రారంభిస్తున్నాం. మీకు, మీ పంచ్‌లకు అప్పగించబడిన బాధ్యతలను మీరు ఏ విధంగా చేబడతారన్న దానిపై మన కృషియొక్క విజయం ఆధారపడి ఉంది. ఈ విజయం కొంతవరకు కేంద్ర, రాష్ట్ర మరియు మీ మధ్య సహకారంపైన ఆధారపడి యున్నది. మా సహకారం మీకు ఎల్లప్పుడు లభిస్తుంది.

మీరు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, పంచాయితీల పనిని మెరుగుపరచేందుకు మీరు చేయగల సూచనలను గురించి, నాకు వ్రాయడానికి మీరు వెనకాడవద్దు.

42వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని ఇటీవలెనే మనం జరుపుకున్నాం. ఈ శుభ సందర్భంగా మీకు నా అభినందనలు, శుభాకాంక్షలు. *

మీ శ్రేయోభిలాషి, రాజీవ్‌గాంధీ

(పి ఐ బి సౌజన్యంతో)

కథానిక :

ఆత్మీయ కథ

శివల జగన్నాథరావు

''ఓపాత చొక్కా అయ్యగారిది వుంటే పడేయమ్మా!''

అని అడిగాడు అతను. అతనిపేరు ఈరయ్య. రిక్షా అద్దెకి తీసుకుని తొక్కుతాడు భార్య సీమాచెలం, ముగ్గురు పిల్లలూ సంసారం అతనిది. ఈ వివరాలన్నీ అన్నపూర్ణమ్మకి చెప్పాడతను.

ఎవరేం చెప్పినా వినేరకంకాదు అన్నపూర్ణమ్మ, తన మనసుకి అవతలి మనిషి నిజాయితీ బొమ్మకడితేనే, ఆవిడ ఆ వ్యక్తిని విశ్వసిస్తుంది.

ఈరయ్య ఆరోజు అన్నపూర్ణమ్మని, మంచి ఎండలో దాదాపుగా రెండున్నర మైళ్ళ దూరానవున్న అమ్మవారి గుడికి తీసుకు వెళ్ళాడు తన రిక్షాలో. ఆవిడ భారీమనిషి. మామూలుగా తన కాయాన్ని చూడగానే ఏ రిక్షావాడయినా రేటు పెంచేస్తాడు. ఈరయ్య అలా చెయ్యలేదు. ఆవిడ ఇచ్చే డబ్బులు ఆవిడ ఇష్టానికీ, దయాధర్మానికీ వదిలిపెట్టాడు.

"మీఇష్టం తల్లీ, రిక్షా ఎక్కండి" అని వినయంగా చెప్పాడు.

ఆ మాటలు మంచి ముత్యాల మూటలా అనిపించాయి అన్నపూర్ణమ్మకి. రిక్షాలో వెడుతూ ఆవిడ ఈరయ్యని పరిశీలించింది. అతని పాదాలకి చెప్పులులేవు. ఒంటిమీద బనీయను బాగామాసి, పిగిలీవుంది. నడుముకి ఒక షరాయి మాత్రం "కాస్త నేనే గట్టిదాన్ని" అంటూ గట్టిగా చెబుతున్నది.

ఈరయ్య ఏదో ఒకటి మాట్లాడకుండా వుండలేడు. అతనిపేరు, కుటుంబం గురించీ చెప్పాడు రోజూ తనకివచ్చే ఆదాయంతో ఖచ్చితంగా మూడొంతులు యజమానికిచ్చేయాలని చెప్పాడు. మిగిలినది తన సంసారానికి బొటాబొటిగా వస్తుందని వాపోయాడు. "మీదయుంటే ఒక చొక్కా వుంటే ఇవ్వమ్మా" అనడిగాడు ఇల్లు సమీపించాక.

అన్నపూర్ణమ్మ తనివ్వదల్చుకున్న డబ్బులుకి మరో రూపాయి ఎక్కువ ఇచ్చింది. ఈరయ్య నింట్లోకిపిలిచి, భర్త తాలూకు పాతచొక్కా ఒకటి ఇచ్చింది. ఇస్తూ "ఒక పనిమనిషి వుంటే చూడునాయినా! నీకు తెలిసిందీ, మంచిదీ, చెప్పిన మాట వినేదీ కావాలి!" అని చెప్పింది.

"నా భార్య వుందమ్మగారూ! అదింతదాకా ఎక్కడా పనులు చెయ్యలేదండీ! దాన్నడుగుతాను! రేప్పొద్దున్న తీసుకు వస్తాను" అని చెప్పాడు ఈరయ్య.

చెప్పినట్టే మర్నాడు వుదయం ఏడుగంటలికి ఈరయ్య భార్యని తీసుకు వచ్చాడు. పాచిగిన్నెలు తోమీ, ఇల్లు మూడు గదులు వూడవడానికి ముప్పయి రూపాయలు ఇస్తానని అన్న పూర్ణమ్మ చెబితే సంతోషంగా ఒప్పుకున్నారా భార్యాభర్తలు.

అంతవరకూ అన్నపూర్ణమ్మకి కథ కులాసాగానే నడిచింది.

సీమాచెలం వచ్చేక కొన్ని సమస్యలు ప్రారంభం అయినాయి.

ఇంట్లో అన్నపూర్ణమ్మ ఒక్కతే వుంటోంది. భర్త అయిదేళ్ళక్రితం కాలధర్మం చెందాడు. ఒక్కడే కొడుకు సుందర్రావు వుద్యోగరీత్యా చాలాదూరంగా, మరో రాష్ట్రంలో వుంటున్నాడు. సుందర్రావుకి పెళ్ళయింది. మగా, ఆడా ఇద్దరే పిల్లలు.

తనకి ఇంచుమించుగా అరవయిఆరేళ్ళు దాటిపోయాయి. ఈ మధ్య ఏ పని చేసుకోలేకపోతోంది! వంట ఎలాగో వండుకుని తింటోంది!

"నాదగ్గరికి వచ్చెయ్యి" అని, సుందర్రావు అడిగాడు.

"ఇది నా మొగుడు నాకోసం కట్టిన ఇల్లురా! దీన్ని వదల్లేనురా! నా ప్రాణంపోతే ఈ ఇంట్లోనే పోవాలి!" అని గట్టిగా చెప్పింది అన్నపూర్ణమ్మ.

తల్లివున్న వూరికి వచ్చేద్దామని సుందర్రావు ప్రయత్నాలు చేసీ, విఫలుడయ్యేడు. "సరేలే! ఏంచేస్తాం! ఎన్నాళ్ళు నడిస్తే ఈ బండి అన్నాళ్ళే నడవసీయి" అందావిడ.

పండగలికి, శెలవలకి పిల్లల్ని, భార్యని పంపిస్తాడు సుందర్రావు. తనకి కుదిరితే తనూవస్తాడు ఇంటికి.

సీమాచెలంకూడా దాని మొగుడులాగే తెగ వాగుతుందని గ్రహించింది అన్నపూర్ణమ్మ. పనిలోకి వచ్చినరోజే సీమాచెలం ఎన్నెన్నో విషయాలడిగింది అన్నపూర్ణమ్మని. ఆవిడ కుటుంబ వివరాలడిగింది. ఆవిడకి ఒక్కడే సంతానం కలిగినందుకు విచారించింది.

"బొత్తిగా ఒక్కడంటే ఒక్కడే పుడితె ఇదిగో, ఇట్లాగే వుంటవమ్మా సమస్యలూ! ఆ పిల్లాడయితే ఎక్కడో వుద్యోగం వొచ్చిందని పారిపోతాడాయింతానూ! ఆడపిల్లయితె మొగుడి

దగ్గరికి వెళ్ళిపోతాడు! మీ ఒంటరితనమూ, మీరూ మిగిలిపోతారు! అందికే ముగ్గురయి నా పిల్లలు వుండాలమ్మా! పోనీ యిద్దరయినా నరే! ఒకరు దూరంగాపోయినా మరోరు అయినా దగ్గరుంటారు గదా!" అంది సానుభూతితో.

అన్నపూర్ణమ్మకి మనసుకెలికినట్టయింది దాని మాటలతో.

"పాపం! మీ ఆయన చచ్చిపోవడం మీకు చేనా లోటుగదా! ఆ మారాజుకేం! తనదారి తను చూసుకున్నాడు! మీరే, మీ ఖర్మానికి మిమ్ముల్ని ఒగ్గేసేడే!! పాపం! మీ రొక్కరూ ఈ కొంపలో బిక్కు బిక్కుమంటూ ఎట్టా వుంటన్నారో! చానా కస్టమే!!"

అన్నపూర్ణమ్మ హృదయం చిందరవందరయిపోయింది. ఆవిడ చెవుల్లోంచీ ఆ మాటలు వెళ్ళీ మెదడుని శూన్యంచేసి, గుండెని వికలం కావించీ, సర్వేంద్రియాలనీ నీరసపరిచేయి.

సిమాచెలం చేతులు గిన్నెల్ని తళ తళ అద్దాల్లా తోమీ పరిశుభ్రపరుస్తున్నాయ్. దాని మాటలు ఆవిడ అంతరంగాన్ని వెల వెలా మసిపూసీ మలినపరుస్తున్నయ్. "ఒక లాభం, ఒక నష్టం ఈ మనిషితో నాకు" అని అనుకొందావిడ నిట్టూర్చి.

"పోనీ మూడు గదుల్లో ఒకగది అద్దెకిచ్చెయ్యకూడదామ్మా" అంది సిమాచెలం.

"మీరెండుగదులుంచుకోండి మీకోసం! ఎప్పుడేనా మీ యబ్బాయి ఒచ్చినా, ఆరికోటీ, మీకోటీ వుంటాయి! మూడో గది అద్దెకిస్తే, ఆళ్ళు మీకు సాయంగా వుంటారుగదా?" అని, సలహా ఇచ్చింది.

దాని సలహా అన్నపూర్ణమ్మకి ఇష్టపడలేదు. కొడుకూ పిల్లలూ ఒస్తే, వాళ్ళందరికీ ఒక్కగది చాలదు అనుకుంది. వంటగది కాకుండా మరో రెండే గదులున్నయ్! అప్పుడు అద్దెకిస్తే అబ్బాయి వాళ్ళొస్తే తను వంటగదిలోనా పడుకొంటుంది??

సిమాచెలం మరీ అధిక ప్రసంగం చేస్తున్నాది అనుకుంది అన్నపూర్ణమ్మ కోపంవచ్చీ. ఏదో పనికి వచ్చింది, పనిచేసుకుని వెళ్ళకుండా తన వ్యక్తిగత విషయాలన్ని ఎందుకు దానికి!? అనవసరంగదా?

ఆమాటే చెబుదామనుకుంది ఆవేశంతో.

"తరవాత చెబుతాన్లే" అనుకుంది ఆలోచించి.

సిమాచెలం నోరు కట్టలేదు. వాగుతూనే వున్నదలా.

"నాకు నలుగురమ్మా పిల్లలు" అని చెప్పింది.

"అదేవిటి! ముగ్గురని చెప్పేరు నీ మొగుడు!" అంది అన్నపూర్ణమ్మ.

"ఇప్పుడు నాలుగు నమ్మచ్చరాలయ్యా ముగ్గురే వున్నారు! అంతకు ముందర నలుగురుండేవోరు!"

"నాలుగోవాడేమయ్యేడు!"

"అందరికంటే మీదవోడాడు! ఆడిపేరు ఎంకట్రవణ అనెట్టుకున్నాము!"

వాడేమయ్యేడిని ఆత్రంగా అడగబోయి ఆగిపోయింది అన్నపూర్ణమ్మ. ఆవిణ్ణి మాట్లాడనీయలేదు సిమాచెలం.

"మావిద్దరవూ ఇంతసలుపా! ఎంకట్రవణేవో తెల్లగుండేవోడు! అంటే మా యత్తమ్మ పోలికన్నమాటాడిది!! పద్నాలుగు నమ్మచ్చరాలు బతికేడాడు! బాగా శ్రద్ధగా నదివేవోడు!"

"వాడేమయ్యేడే!" అని ఎంతో ఆత్రుతతో అడగబోయి మళ్ళా నోరుమూసుకుంది అన్నపూర్ణమ్మ.

"చిన్నప్పట్నించీ అన్నీక్లాసులూ ఫస్టే!! వందకి వందా మార్కులు! మేస్టర్లందరికీ ఎంకట్రవణంటే శానా ఇస్టం! రెండు మూడుసార్లు బహుమతులుకూడా చదువులో పట్టుకొచ్చేడాడు!"

"అలానా?"

"కరాటే నేర్చుకున్నాడాడు! ఎవరినైనా ఇట్టే చిత్తుచేసీసీవోడు!! సినీమా పాటలయితే ఎంతబాగా పాడేవోడో!!"

చెబుతూ చెబుతూ హఠాత్తుగా సిమాచెలం బావురుమన్నది. త్రుళ్ళిపడింది అన్నపూర్ణమ్మ.

"అయ్యయ్యో! అదేవిటే! ఏవయిందే!" అంది దానిదగ్గరికి వెళ్ళి.

సిమాచెలం ముక్కు, కళ్ళు చీరెకొంగుతో తుడుచుకుంది. ఎక్కిళ్ళపడుతూ చెప్పింది! "మా ఎంకట్రవణెంతబాగా పాడ్తాడో నమ్మా! ఆడిపాటలన్నీ రోజూ రాత్రిపగళ్ళు నా తల్లిగుండెల్లో గిరా గిరా తిరుగుతాయమ్మా! నాకింక నిద్రపట్టదమ్మా! అన్నం నయించదమ్మా! ఎంకట్రవణకి ఆ ఎధవ అలవాటు అవకపోతే ఆడు ఎంతో నక్కగా పదికాలాలపాటు వుండేవోడుతల్లీ!"

"వెధవలవాటా! ఏ అలవాటు?"

"అసలంతా నాఖర్మ!" నెత్తి కొట్టుకుంది సిమాచెలం.

అన్నపూర్ణమ్మకి ఎంతో ఆత్రంగావుంది. కాస్త వినుగూ కలుగుతోంది. సిమాచెలం నస్సెన్సుతో చంపుతోంది!! పోయేవంటుంది! ఎలా పోయేడంటే ఒకంతటా చెప్పదు!! ఇది రచయిత్రి అయితే నస్సెన్సుతో పాఠకుల్ని వెర్రెత్తించేస్తుంది!! పత్రికల సర్కులేషన్ని పెంచేస్తుంది!! అనుకుందావిడ.

సశేషాన్ని సమాప్తాన్ని సిమాచెలానికే వదిలిపెట్టేసింది అన్నపూర్ణమ్మ. ఇహదాంతో సాల్లేననుకొని.

ఆ రోజంతా సిమాచెలం ఇంకేమీ చెప్పలేదు

అమ్మగారిని బాధపెట్టి తను బాధ పడడంతోటే.

రోజు గడిచిపోయింది.

మర్నాడు పుదయం ఏదో గంటకి హాజరేయించుకొంది సిమాచెలం. గిన్నెలు అద్దాల్లా తోమింది. ఇల్లు అద్దంలా తుడిచీ శుభ్రం చేసింది. దానిమననూ, అమ్మగారిమననూ ఖరాబు చేసే

సింది. "ఇంటికోసం ఒంటిని నేను ఖరాబుచేసుకుంటున్నాను" అనుకుంది అన్నపూర్ణమ్మ.

ఎంకట్రవణ సిమాచెలం గుండెల్లో పటం కట్టుకునీ నిలిచి పోయేడని గ్రహించింది ఆవిడ.

స్నేహితులు ఎంకట్రవణని పాడుచేసేరసి చెప్పి భాధ పడ్డది సిమాచెలం.

వాడికి మత్తు సిగరెట్లు మప్పేసేరు!! అవి కాల్చేవాడు! వాటిమత్తు సుఖానికి అలవాటయిపోయేడు! బానిసే అయిపోయేడు! తండ్రికి కోపం వచ్చి తిట్టేడు కొట్టేడు. ఏం చేసినా ఎంకట్రవణ మానుకోలేకపోయేడు తన ఆలవాటుని!! ఆ మత్తుకోసం డబ్బులు ఇంట్లో దొంగతనం చేశాడు!! డబ్బులు దొరకకపోతే వాళ్ళనీ వీళ్ళనీ అడిగాడు! అబద్దాలాడేడు! ఆ మత్తుపదార్థాలు పడకపోతే పిచ్చెక్కినట్టే అయిపోయేవాడు! తండ్రి వాడిని డాక్టరుదగ్గరికి బలవంతాన లాక్కెళ్ళాడు. కాని, ఆనరికే విషంతో ఎంకట్రవణ రక్తం కలుషితం అయిపోయింది! ఒకరోజు ఎంకట్రవణ పారి పోయేడు ఎక్కడికో!!

"ఎక్కడికి పారిపోయేడువాడు?" అడిగింది అన్నపూర్ణమ్మ.

"నా మొగుడు ఆడినెత్తుకుతూ పూరుపూరంతా తిరిగేడు!! పోలీసులతో చెప్పేడు. ఆడికాసిగిరెట్లపీ మప్పిన ఎధవల్ని చూపించి పట్టించేసేడు! ఆళ్ళనాళ్ళు బొక్కలో తోసేసేరు! ఎంకట్రవణ ఆ తరవాత మరో పూర్లో ఓలాగీకింద పడ్డాడనీ తెల్సింది మాకు!! పరిగెత్తాం!! ఏంనాభం! ఆడి శరీరం ముద్దయిపోనాది!! ప్రేణం గాల్లో కల్సిపోనాది!!"

బావురుమన్నాది సిమాచెలం.

అన్నపూర్ణమ్మ హృదయం వికలమయిపోయింది.

చెడ్డ అలవాట్లు సమాజాన్ని, కుర్రవాళ్ళని ఎంతగా పాడు చేస్తున్నాయో! అనుకుని విచారించింది.

ప్రతిరోజూ సిమాచెలం దాని హృదయవిదారకమైన కథని చెబుతూనే వున్నాది. రోజూ ఎందుకు చెబుతుంది! అనుకుంది అన్నపూర్ణమ్మ. "చెప్పావుకదా!" అంది. సిమాచెలం విన్పించుకో లేదు. నేరకపోయీ దీన్ని నేను పనికి పెట్టుకున్నాను అనుకున్నది ఆవిడ చిసిగీ.

ఆ మరుసటి నెలలో పండగకి అన్నపూర్ణమ్మ కొడుకూ, కోడలు, పిల్లలు వచ్చేరు.

సుందర్రావుని కిందినించీ మీదిదాకా పాతికసార్లుచూసింది సిమాచెలం. "బాగున్నారు! తెల్లగున్నారు! మా ఎంకట్రవణ లాగే!" అంది.

సిమాచెలం, సుందర్రావు ఆ ఇంట్లో ఎక్కడవుంటే అక్కడే అదీ వుంటూ అతడిని కళ్ళు విప్పార్చీ చూడసాగింది. సుందర్రావు పాటలు పాడుకుంటూ స్నానంచేస్తాడు. పాడుకొంటూ బట్టలేసుకుంటాడు. అతనేపనిచేసినా సిమాచెలం కళ్ళింత చేసుకొని చూస్తోంది.

"మా ఎంకట్రవణా మీలాగే నక్కగా పాడేవోడు" అంది, దానికళ్ళు రెండుచెరువులే అయినాయి.

సుందర్రావు ఖంగారుపడి తల్లిని "ఏవిటమ్మా దాని గొడవ! ఏడుస్తోందెందుకని! ఎంకట్రవణెవరు!" అనడిగాడు.

సిమాచెలం దాని చచ్చిపోయిన కొడుకుని, తనకొడుకుతో పోల్చడం ఏదవడం అదీ అన్నపూర్ణమ్మకి ఇబ్బందిగావుంది. మనసుకి కష్టంగా అన్పించింది. 'నేరకపోయి దీన్ని పనికి పెట్టాను' అనుకుంది మళ్ళా.

సిమాచెలం కొడుకుకథని కొడుక్కి చెప్పింది.

సుందర్రావు "అయ్యో పాపం! ఎంతపనైందీ!" అన్నాడు,

అతను సిగరెట్లు కాలుస్తూ, వీధిగదిలో కూచున్నాడు,

సిమాచెలం కేకలు విన్పించీ అన్నపూర్ణమ్మ ఏమైందోనని వంటగదిలోంచి వెళ్ళింది గబగబా. కోడలు విజయ నవ్వుతోంది,

"ఏవీలేదత్తయ్యా! ఆయన సిగరెట్లు కాలుస్తున్నారనీ, అదేమో ఆట్లా అరుస్తోంది చూడండి! ఎవరు అవిసీకు అలవాటు చేసేరని నిలదీస్తోంది!! ఆ సిగరెట్లే మా ఎంకట్రవణని పాడు చేసేయని కేకలు పెడ్తోంది!!" అని చెప్పింది.

సిమాచెలం సుందర్రావు దగ్గరగావెళ్ళి నోట్లో సిగరెట్టు గభుక్కున లాగేసి వీధిలోకి గిరాటేసేసింది!

అందరూ విస్తుపోతూ చూశారు

"ఒద్దు నాయినా! తాక్కు-బాబూ! నామాటనమ్ము!"

సుందర్రావుకి కోపం ఫెళ్ళునొచ్చేసింది కాని—

నిగ్రహించుకున్నాడు ఆలోచించి; సిమాచెలం తల్లిగుండెని బోధపరచుకొని

"ఇవి ఆ మత్తు సిగరెట్లుకావు తెల్సా! విషంలేదు దీన్లో! నేనేమీ అయిపోను!" అని చెప్పాడు.

సిమాచెలం వినడంలేదు. దానిమాటేదానిది! రానివెర్రే దానిది! దానిగుండె చెరువయిపోయివుంది. అది మళ్ళా ఎండ డంలేదు. కాలం ఆచెరువుని ఏమాత్రమూ ఎండబెట్టడంలేదు.

కొడుకుపోయిన దుఃఖం ఆతల్లిని ఎంత గాలీవాన అయి వూపేస్తోందో గ్రహించుకున్నారు అన్నపూర్ణమ్మావాళ్ళు.

సుందర్రావు ఆ ఇంట్లో ఒక్క సిగరెట్టు మనసారా కాల్చ లేకపోయాడు-సిమాచెలం వున్నంతసేపూ!! అన్నపూర్ణమ్మకూడా మానెయ్యమని బ్రతిమాలింది కొడుకుని. అతడు సిగరెట్లు తాక్తూ డదని తనమీద ప్రమాణాలు చేయించుకొంది సిమాచెలం!!

ఆ పర్యాయం సుందర్రావు పర్యటనలో ఒకస్థిర నిర్ణయం తీసుకున్నాడు. తల్లిని తనవెంట తీసుకుపోవడానికి నిశ్చయించాడు.

ఈమారు అన్నపూర్ణమ్మ అభ్యంతరం ఏమీ చెప్పలేదు. *

యోజన

పారిశ్రామిక భద్రత

పాలంకి సత్యనారాయణ

మానవుని జీవితానికి విలువకట్టడం చాలా కష్టసాధ్యమైనపని. ఆర్థిక శాస్త్రవేత్తలు దేశ సంపద పెరుగుదలకు ఒక మనిషి చేసిన కృషినిబట్టి జీవిత విలువను నిర్ణయించడానికి ప్రయత్నిస్తారు. ఇది చాలా నిర్దాక్షిణ్యమైన పద్ధతి. ఒక కొడుకుగా భర్తగా తండ్రిగా మనిషిజీవితానికి ఎంతో విలువ వుంది. ఈ విధంగానే స్త్రీలకి చెప్పుకోవచ్చు. కేవలం ధన విషయంగా చూస్తే వర్థమాన దేశాలలో మనిషి జీవితానికి పెద్దగా విలువ వుండదు. అయినా ధర్మానికి ప్రతిరూపమయిన మనదేశంలో ఒక మనిషి ప్రాణం కాపాడడానికీ, అతనికి భద్రత కల్పించడానికీ ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. మానవుని భద్రతకై కల్పించబడిన అనేక నదుపాయాలలో పారిశ్రామిక భద్రత ఒకటి. ఈ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం నిత్యం కృషి చేస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

పారిశ్రామిక భద్రత-ఆవశ్యకత

ప్రమాదాలలో మరణించినవారి సంఖ్యను విశ్లేషిస్తే వివిధ వృత్తులలో మరణించినవారి శాతాలు క్రింది విధంగా ఉన్నాయి. రవాణా 12 శాతం, ఇన్సూరెన్స్ ఆర్థిక పనులు 2 శాతం వ్యవసాయం 11 శాతం, గ్యాస్, నీరు, కరెంటు సప్లై 1 శాతం వివిధ వృత్తి పనులు, వ్యాపారాలు 7 శాతం ఉత్పత్తి పనులు 33 శాతం, నిర్మాణ పనులు 24 శాతం.

పై లెక్కలను గమనిస్తే ఉత్పత్తి నిర్మాణ పనులలోని ప్రమాదాల సంఖ్య 50 శాతం కన్నా ఎక్కువ అని తెలుస్తుంది. ఈ రెండు పనులూ కూడా పరిశ్రమలలోనే ఎక్కువ. అందుకే పారిశ్రామిక రంగంలో భద్రత చాలా అవసరం.

ప్రమాదాలవల్ల నష్టాలు

పనిపేళలలో జరిగే ప్రమాదాలవల్ల ప్రపంచం మొత్తంమీద ప్రతి ఏటా 1,80,000 మంది మరణిస్తున్నారు. 110 మిలియన్ల మందికి అంగవైకల్యం ప్రాప్తిస్తోంది. 5 మిలియన్ల రోజుల పని నష్టం సంభవిస్తోంది. మనదేశంలో ప్రమాదాలవల్ల కలిగే నష్టం, ప్రతిఏటా 2000 కోట్ల రూపాయలని లాస్‌ప్రివెన్షన్ సొసైటీ ఆఫ్ ఇండియా అంచనావేసింది. సామాన్య మానవుని దృక్పథంతో చూస్తే ఒక కుటుంబం తన పోషకుణ్ణి కోల్పోవడం చాలా శోచనీయమైన సంగతి. అందుకే పారిశ్రామిక రంగంలో జరిగే ప్రమాదాలను నివారించడానికి ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రభుత్వ కృషి

పారిశ్రామిక రంగంలో జరిగే ప్రమాదాలు నివారించడానికి ప్రతి కార్మికునికీ భద్రత కల్పించడానికీ ప్రభుత్వం కర్మాగారాల చట్టాన్ని (ఫ్యాక్టరీస్ ఆక్టు) రూపొందించింది. పెట్టుబడిదారులు కార్మికుల సంక్షేమం పట్టించుకోకుండా తమ స్వంత లాభం మాత్రం చూసుకుందుకు ప్రయత్నిస్తారు. ఆ ప్రయత్నాలను నివారించి, కార్మికులకు న్యాయం చేకూర్చడం, వారికి భద్రత కల్పించడం ఈ చట్టం యొక్క ముఖ్యోద్దేశం. ఈ చట్టం అమలు చెయ్యడానికి ప్రభుత్వ యంత్రాంగంలో ఒక శాఖ (డిపార్టుమెంటు) ప్రత్యేకంగా పనిచేస్తోంది. ఫ్యాక్టరీల యాజమాన్యం చట్టం అమలు చేసేలా చూడడం; కర్మాగారాలలో భద్రతకు అన్ని నదుపాయాలు కలుగచెయ్యడం ఈ శాఖయొక్క ముఖ్యమైన పనులు.

ఫ్యాక్టరీల చట్టంలోని ముఖ్యాంశాలు

ఫ్యాక్టరీల చట్టం కార్మికుల భద్రత, సంక్షేమం మొదలైన అంశాలతో కూడుకొని ఉంది. భద్రతఅంటే కేవలం యంత్రం వద్ద పనిచేసేటప్పుడే కాదు ఇతర సమయాలలో ఇతర చోట్లలో కూడా అనువైన పరిస్థితులు కల్పించడం. ఈ క్రింది అంశాలు ఫ్యాక్టరీల చట్టంలోముఖ్యమైనవి.

1. యంత్రాల వద్ద భద్రత : యంత్రాలు పనిచేస్తున్నంత కాలం వాటిలో తిరిగే ప్రతిభాగానికీ రక్షణ కవచాలు ఉంచాలి. యంత్రాలు నడిచేటప్పుడు అక్కడ పనిచేసే కార్మికునికి బిగుతుగా ఉన్న దుస్తులు యజమాని ఇవ్వాలి. శక్తిని అపుచేసే పరికరానికి పొరపాటున ఆన్ కాకుండా దానికి తాళం (Lock) ఏర్పాటు చెయ్యాలి. బరువులెత్తే యంత్రాలు సాంకేతిక పరిజ్ఞానంతో, దృఢమైన వస్తువులతో నిర్మింపబడి ఉండాలి. ఈ విధంగా పారిశ్రామిక భద్రతకోసం అనేక సాంకేతిక నియమాలు ఉన్నాయి.

(2) ఉత్పత్తి కార్యాలవల్ల కలిగే వ్యర్థ పదార్థాలనీ, ద్రవాలనీ దూరంగా తొలగించాలి. దుమ్ము, పొగా పోవడానికి ఏర్పాట్లు చెయ్యాలి. విశాలంగా పనిచేసుకునే చోటు ఉండాలి. ఇవన్నీ కార్మికులకు అనారోగ్యం కలిగి వారి భద్రతకు ఆటకం కలుగకుండా ఉండే చర్యలు.

3. కార్మికుల భద్రతను చూసే అధికారిని ఫాక్టరీలో నియమించాలి.

4: ఏ వ్యక్తి అయినా పనిని శ్రద్ధగా, జాగ్రత్తగా చెయ్యాలంటే అతనికి ఫాక్టరీలో అసౌకర్యంగా ఉండకూడదు. త్రాగే నీరు, మరుగు దొడ్లు వంటి సదుపాయాలు అత్యంత ముఖ్యమైనవి. అలాగే కాంటీనులు, విశ్రాంతి గదులు చాలా అవసరం. పనికి వచ్చే తల్లుల మనస్సులు వారి బిడ్డల క్షేమం గురించిన ఆలోచనలో ఉంటే వారు జాగ్రత్తగా పనిచెయ్యలేరు. అందుకే ఫాక్టరీలలో శిశు సంరక్షణాలయాలు ఏర్పాటు చెయ్యాలి.

5. ఏ వ్యక్తికూడా ఒక నియమిత కాలాన్ని దాటి జాగ్రత్తగా పని చెయ్యలేడు. శరీరానికి విశ్రాంతి చాలా అవసరం. అందుకే కార్మికుల పని గంటలు, శలవులు మొదలైన విషయాలపై నియమాలున్నాయి.

ఈ విధమైన అనేక నియమాలవల్ల ప్రభుత్వం కార్మికుల భద్రతను సంరక్షించడానికి ప్రయత్నిస్తోంది.

కర్మాగారాలలో భద్రత:

ప్రభుత్వం ఈ విధంగా అనేక నియమాలతో కార్మికుల భద్రతకోసం పాటుపడుతోంది. ఆ నియమాలను అనుసరించి ఫాక్టరీ యాజమాన్యం భద్రత, సంక్షేమం కోసం సదుపాయాలు కల్పిస్తోంది. కానీ చాలా చోట్ల ఇవి కేవలం కంటి తుడుపుగానే ఉంటున్నాయి. లాభార్జనే పరమావధిగాకల యాజమాన్యానికి ఉత్పత్తి పెరుగుదలమీద ఉన్న శ్రద్ధ కార్మికుల భద్రతమీద ఉండదు. కార్మికులకుకూడా తమ పని తొందరగా చేసుకొని పోవాలనే ఉంటుంది. లేదా ఉత్పత్తినీ తద్వారా లాభాలనూ పెంచి బోనస్‌ని పొందాలని ఉంటుంది. పనివేగానికీ, ఉత్పత్తి పెరుగుదలకీ ఇచ్చిన ప్రాధాన్యత భద్రతకు ఇవ్వబడడంలేదు. ఏటా జరుగుతున్న ప్రమాదాలను విశ్లేషిస్తే అందులో కార్మికుల అజాగ్రత్త వల్ల జరిగినవే ఎక్కువ ఉంటున్నాయి. అందుకే కార్మికులకు భద్రత విషయంలో శిక్షణ ఇవ్వడం చాలా అవసరం. అలాగే ప్రమాదాలు తక్కువ జరిగిన ఫాక్టరీలకు గుర్తింపునివ్వడం కూడా చాలా ముఖ్యం. ఈ రెండు ముఖ్యోద్దేశాలతో జాతీయ భద్రతా మండలి స్థాపింపబడింది.

జాతీయ భద్రతా మండలి

జాతీయ భద్రతామండలి ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న స్వయం ప్రతిపత్తిగల సంస్థ. దీని శాఖలు అన్ని రాష్ట్రాలలోనూ ఉన్నాయి. భద్రత విషయమై అనేక పుస్తకాలు, లీఫ్‌లెట్స్ ఈ సంస్థ ప్రచురిస్తుంది. కర్మాగారాలలోని ఇంజనీర్లకు, సూపర్వైజర్లకు కార్మికులకు భద్రత గురించి శిక్షణనిస్తుంది. భద్రతకు ప్రాధాన్యతనిచ్చి ప్రమాదాలు నివారించడంలో ముందున్న కర్మాగారాలకు బహుమతులందిస్తుంది. ప్రతిఏటా భద్రతా దినోత్సవం పాటించడం ద్వారా భద్రతకు విలువను పెంపొందిస్తుంది.

జాతీయ భద్రతాదినం :

ప్రతిఏటా మార్చి 4వ తేదిని జాతీయ భద్రతాదినంగా పాటిస్తున్నారు. ఆ రోజున అన్ని కర్మాగారాలలో భద్రతను పాటిస్తాయని ప్రతిజ్ఞ చేస్తారు. భద్రత విషయంలో అనేక పోటీలు నిర్వహించి బహుమతులివ్వడం కూడా జరుగుతుంది. భద్రత యొక్క ప్రాధాన్యతను తెలియచెయ్యడమే ఈ దినంయొక్క ముఖ్యోద్దేశ్యం.

మనదేశం ముందంజ :

ప్రపంచం మొత్తంలో జరిగే ప్రమాదాలతో పోలిస్తే మన దేశంలో ప్రమాదాల సంఖ్య తక్కువ. ప్రపంచంలో రోజుకి 876 మంది ప్రమాదాలతో మరణిస్తున్నారు. అందులో మన దేశ సంఖ్య సుమారు 81 మాత్రమే. ప్రపంచంలో దేశ జనాభాలో మనది రెండవ స్థానం. పారిశ్రామికంగా కూడా మనది అభివృద్ధి చెందుతున్న దేశం అయినా మన ప్రమాదాల సంఖ్య ప్రపంచ సంఖ్యలో 6 శాతం కూడా లేదంటే మనం భద్రతలో అగ్ర స్థానంలో ఉన్నామని చెప్పక తప్పదు.

ముగింపు :

కార్మికుల భద్రతకై ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. ఫాక్టరీల యాజమాన్యాలచేత ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నది. కార్మికులంతా ఆ సదుపాయాలు వాడుకుని తమ భద్రతకోసం పాటు పడాల్సిన అవసరం ఎంతో వుంది. "శరీరమాద్యంఖలు ధర్మసాధనం" అన్న పెద్దలమాట మర్చిపోకూడదు. శరీరం సరిగా ఉన్నప్పుడే విధి నిర్వహణ చెయ్యడం సాధ్యమవుతుంది. ఆ ప్రయత్నంలో ప్రభుత్వ కృషి సఫలీకృతమయ్యేలా చెయ్యాల్సిన బాధ్యత కార్మికలోకంపై ఉంది. *

యోజన

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో నల్లధనం ప్రభావం – ఒక పరిశీలన

ఎన్. కనకయ్య

ప్రపంచములోని దేశాలన్నింటిలో నల్లధనము (బ్లాక్‌మనీ) జటిల సమస్యగా తయారైంది. ఈ నల్లధనం ఆర్థిక వ్యత్యాసాలకు అసమాన పంపిణీకి దారితీసి ఆర్థిక న్యాయం, సాంఘిక న్యాయ కల్పనకు తీవ్రమైన విఘాతాన్ని కలిగించడం గమనార్హం. నల్లధనం సమస్య అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆర్థిక వ్యవస్థలకు మాత్రమే పరిమితం కాలేదన్నది నిజం.

అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా ఆర్థిక వ్యవస్థలోని జి ఎన్ పిలో 13 నుండి 33 శాతం, ఇటలీ, స్వీడన్‌లో 15, శాతం బ్రిటన్‌లో 10 శాతం, జపాన్‌లో 5 శాతం, ఇజ్రాయిల్‌లో 33 శాతం ఉండగా భారతదేశంలోని నికరాదాయంలో (జిఎన్‌పి) 48.1 శాతం నల్లధనం ఉందని అంచనా.

ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశాన్ని పాలించినపుడు వారు అవలంభించిన పరిపాలనా విధానం, ఆర్థిక విధానం, లంచ గొండితనం నల్లధనానికి దారితీసింది.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత నల్లధనమనే (బ్లాక్‌మనీ) పదం వాడుకలోకి వచ్చింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం వస్తు సేవల్లో తీవ్రమైన కొరత ఏర్పడడంవల్ల వస్తుసేవల ధరలు పెరిగి నల్లధనం సమస్య జటిల సమస్యగా పరిణమించింది.

నల్లధనమంటే పన్నులు ఎగవేత మూలంగా ఏర్పడేధనం. ప్రభుత్వ అంచనాలకు అందని ద్రవ్యం అన్యాయంగా, వక్ర మార్గాల ద్వారా సంపాదించిన డబ్బు. నల్లధనం సంఘ వ్యతిరేక కార్యకలాపాల ద్వారా సంపాదించిన డబ్బు.

వాంచూ కమిటీ అభిప్రాయం ప్రకారం 'బ్లాక్‌మనీ' అనగా ప్రభుత్వ అంచనాలకు అందని "అన్‌ఎకౌంటెడ్" మని.

పారిశ్రామిక వేత్తలు అదాయపన్ను చెల్లించేవారు పన్ను ఎగవేతద్వారా "బ్లాక్‌మనీని" ప్రోగుచేస్తున్నారు. భారతదేశంలోని 80 శాతం జాతీయాదాయం, జాతీయ సంపద 20 శాతం కుటుంబాలకు పంపిణీ చేయబడగా మిగతా 20 శాతం సంపద 80శాతం కుటుంబాలకు అక్రమ పంపిణీ కావటంవల్ల తీవ్రమైన ఆర్థిక వ్యత్యాసాలేర్పడి ధనికులు మరీ ధనికులు కావడం పేదలు నిరు పేదలుగా మారి దారిద్ర్యరేఖ క్రింద జీవించేవారి శాతంలో గణనీయమైన తగ్గుదల జరుగక పోవటానికి కారణం రోజురోజుకు మన ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న నల్లధనమని చెప్పొచ్చు.

జాతీయాదాయ పంపిణీ సక్రమంగా శాస్త్రీయంగా జరుగక పోవటంవలన నల్లధనం ఏర్పడుతుంది. మన ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ సంస్థలు ఉద్దేశించిన లక్షిత ఉత్పత్తిని సాధించక పోవటంవలన వస్తు సేవలకు కొరత ఏర్పడి ద్రవ్యోల్బణపురేటు గణనీయంగా పెరగటం, ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల ఊబిలో చిక్కుకుపోయి అనేక పరిశ్రమలు పారిశ్రామిక రుగ్మతకు గురి కావటంవలన ఉత్పాదకత కుంటుపడి వస్తు, సేవల సప్లైలో తీవ్రమైన కొరత ఏర్పడి నల్లధనం ఎక్కువ కావటం శోచనీయం

మన ఆర్థిక వ్యవస్థలోని ఉత్పత్తిలో ఎక్కువ భాగం ప్రైవేట్ రంగం ఆధీనంలో జరగటం, జనాభాకు అవసరాలకు సరిపోను వస్తు సేవల ఉత్పత్తి కొరతగా ఉండడం, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి నల్లధనం సృష్టించబడుచున్నది.

స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం అవలంభించిన ఆర్థిక విధానం, పారిశ్రామిక విధానం, పారిశ్రామిక లైసన్సింగ్ విధానం మరియు ద్రవ్య, కోశవిధానాలు నల్లధన సమస్యను నిర్మూలించటంలో విఫలం కావటం గమనార్హం. నల్లధనం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో గణనీయంగా పెరగటంవలన ఆర్థిక వ్యవస్థలోని ప్రాధాన్య రంగం (రంగాలు) చాలా వెనుకబడిపోవటం శోచనీయం. ప్రభుత్వం అవలంభించిన పన్ను విధింపురేటు ఎక్కువగా ఉండడంవలన చాలా మంది పన్నును ఎగవేస్తున్నారు. ఈ పరిస్థితి నల్లధనం సృష్టిని త్వరితం చేస్తోంది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో నల్లధనం యొక్క ప్రభావాన్ని తీవ్రతను అంచనా వేయటానికి అనేక కమిటీలు మరి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాయి.

మన దేశ ఆర్థిక వ్యవస్థలో 1980–81 సంవత్సరంలో కేంద్రప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రపాలిత ప్రాంతా

లకు వస్తులద్వారా 37 శాతం రాబడి వచ్చేది. 1987–88 సంవత్సరం నాటికి వస్తులద్వారా వచ్చే రాబడి 15 శాతానికి తగ్గింది. దీనికి ప్రధాన కారణం వస్తుల ఎగవేత ఎక్కువగావడం. ప్రత్యక్ష వస్తుల ఎగవేత మన ఆర్థిక వ్యవస్థను పీడించటము వలన నల్లధనము సమస్య తీవ్రతరం కావటం గమనార్హం.

నల్లధనము వివిధ రంగాలలో ఈ క్రింది విధంగా ఉన్నట్లు ఇటీవల అంచనాలు తెలుపుతున్నాయి.

1. పారిశ్రామిక రంగం రూ. 671 కోట్లు.
2. వర్తకం, వాణిజ్యం,రవాణా రూ. 975 కోట్లు.
3. నిర్మాణ కార్యక్రమాలు- భారీ ప్రాజెక్టులు రూ. 262 కోట్లు.
4. చలన చిత్రాలు, వృత్తులు, సేవారంగాలు రూ. 439 కోట్లు.

1979-80 సంవత్సరంలో బొంబాయి నగరంలోని 6000 మంది పారిశ్రామిక వేత్తలు లక్షల ఆదాయాన్ని ఆర్జిస్తూన్నప్పటికి ఆదాయం పన్ను ఎగనేసినట్లు అంచనాలున్నాయి.

మద్రాస్ నగరంలో సంవత్సరానికి 677 కోట్ల రూపాయల నల్లధనం సృష్టించబడుతుందని పరిశోధకుల అంచనాలు తెలుపుతున్నాయి.

ఆర్థికవేత్తల అంచనా ప్రకారం నల్లధనం 1968–69లో రూ. 2888 కోట్ల నుండి 1969–70 సంవత్సరంలో రూ. 3080 కోట్ల వరకు పెరిగింది.

మనదేశంలో మూడు రకాల నల్లధనం (బ్లాక్‌మనీ) కలదు.

1. సాధారణ నల్లధనం అంటే ఆర్థిక సూత్రాలను పన్ను చెల్లింపు నిబంధనలను సూత్రాలను ఉల్లంఘించి ఆదాయ వర్గాల వారు పన్ను ఎగవేయటం.

2. కంపౌండ్ నల్లధనం అంటే ఆర్థిక వ్యవస్థలో ఆదాయాలు పెరిగి పొదుపు పెరిగి తిరిగి పెట్టుబడిచేసినపుడు బ్లాక్‌మనీ కంపౌండ్ రేటులో పెరగటానికి దోహదపడుతుంది.

3. రాజకీయ పాలనా యంత్రాంగంలో పేరుకుపోయిన అలసత్వం, నిర్లక్ష్యం, ఉదాసీనత, అవినీతి బంధుప్రీతి ప్రాంతీయతత్వం, కులతత్వం, మతతత్వం బ్లాక్‌మనీ ఏర్పడటానికి దోహదపడుతున్నాయి.

మనదేశ ఆర్థిక వ్యవస్థలో నల్లధనం గురించి ఖచ్చితమైన అంచనాలు చేయటం ఇబ్బందితో కూడుకొన్నది. కొన్ని కమీషన్‌లు ఉజ్జాయింపుగ నల్లధనమును (బ్లాక్‌మనీ)ను అంచనావేయటం జరిగింది.

మన ఆర్థిక వ్యవస్థలో నల్లధనం ప్రభావాన్ని అంచనా వేసిన జాతీయ పబ్లిక్ ఫైనాన్స్ మరియు పాలసీ రిపోర్టును క్రింది పట్టికద్వారా పరిశీలించవచ్చు.

సంవత్సరం	అంచనావేసిన నల్లధనం రూ॥ కోట్లలో
1973–74	5,801
1976–77	9,016
1977–80	15,432
1980–81	18,241
1983–84	37,000
1984–85	40,000

(మూలం : జాతీయ పబ్లిక్ ఫైనాన్స్ మరియు పాలసీ రిపోర్టు)

1973–74 సంవత్సరంనుండి 1980–81 సంవత్సరంవరకు నల్లధనం 21 శాతం పెరిగింది. 1983 సంవత్సరంలో రూ. 20,000 కోట్ల నల్లధనము ఏర్పడ్డది.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో స్వల్పకాలానికొరకు ప్రవేశపెట్టిన అనేక నియంత్రణలు ధరల అదుపు మరియు పంపిణీ వ్యవస్థపైవున్న నియంత్రణలు స్వాతంత్ర్యానంతరం కొనసాగటంవలన భారతదేశ ఆర్థిక వ్యవస్థలో బ్లాక్ మార్కెటింగ్ బలపడడానికి దారితీయడం శోచనీయం. గమనార్హం.

స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల కొరతను నివారించడంలో విఫలం కావడంతో వ్యాపారస్తులు, కమీషన్ ఏజంట్లు మార్కెట్లో, వస్తువులకు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మి అధిక లాభాలు ఆర్జిస్తూ ఆర్థిక వ్యవస్థలో నల్లధనాన్ని సృష్టిస్తూ ఆర్థిక వ్యవస్థను ద్రవ్యోల్బణానికి గురిచేస్తున్నారు.

ప్రభుత్వం అవలంభిస్తూన్న పారిశ్రామిక లైసెన్స్‌లను జారీచేయటంలో అనేక అపక తపకలు, పర్మిట్లను విచక్షణారహితంగా జారీచేయటం, పరిపాలనా యంత్రాంగంలో జాడ్యంగా పరిణమించిన అవినీతి, ఆశ్రిత పక్షపాతం, ప్రభుత్వం విధించిన రూల్సు రెగ్యూలేషన్స్‌ను అధిగమిస్తూ అనమర్థతో కూడుకున్న పాలనా నిర్వహణ మన ఆర్థిక వ్యవస్థలో నల్లధనం సమస్యను తీవ్రతరం చేస్తోంది.

స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వంచేసే ప్రణాళికేతర వ్యయం శీఘ్రంగా పెరుగుతూంది. 1975–85 దశాబ్దంలో రెవెన్యూ ఆదాయం పరిస్థితి 10.5 శాతంవద్ద స్తంభించిపోయింది. ఐదో ప్రణాళికా కాలంలో 8.2 శాతం వున్న పన్నుల ఆదాయం వనరుల మొత్తంలో 6వ ప్రణాళికలో 7.9 శాతానికి తగ్గింది. కాని కేంద్రం

అవస్నీ నేను బాగా అర్థంచేసుకున్నాను. అయినా మీకు తెలియని దేముంది చెప్పండి" అని చెప్పింది. అప్పుడు వెంకన్న తగ్గు స్వరంలో "ఏవో కథలో అలా వ్రాయవలసి వచ్చింది వ్రాశాను. కాని మన నిజ జీవితంలో అది చెల్లదు" అని భార్యవంక చూస్తూ అన్నాడు. ఆ రోజుతో ఆ సంగతికి భార్యాభర్తలిద్దరూ మంగళం పలికారు. అలా జరిగాయి రోజులు....

పెద్దబ్బాయి పుట్టినరోజు రానే వచ్చింది. వెంకన్న ఆఫీస్ సిబ్బందికంతా పార్టీ ఏర్పాటు చేశాడు. చిన్నవాడికి అతని తల్లి కమలమ్మ అన్న పుట్టినరోజు సందర్భంగా మూడేళ్ళ రాకేష్‌కు ఆడపిల్ల గౌను తొడిగి అన్న ప్రక్కన కూర్చోబెట్టి ఫొటో తీయించింది. తరువాత అబ్బాయికి మామూలుగా ప్యాంట్‌షర్ట్ తొడిగింది. ఈ ఆడపిల్ల ఫొటో విషయం వెంకన్నకు తెలియదు.

మరునటి రోజు వెంకన్న పుట్టినరోజు పండుగ సందర్భంగా తీసిన ఫోటోలను చూస్తూ సంబరపడుతున్నాడు. రంజిత్ తన తమ్ముడితో తీసుకున్న ఫొటో చాలా బాగా వచ్చింది. ఈ ఫొటో రహస్యం తెలియని వెంకన్న భార్యను పిలిచి "చూశావా కమలా, ఈ పాప ఎంత ముద్దుగా వుందో, అటువంటి ఆడపిల్లలేకపోవడం మన దురదృష్టం అని గొణుక్కున్నాడు. వెంటనే భార్య పక పక నవ్వింది. ఆ నవ్వు అర్థం కాని వెంకన్న కోపంతో "నేను చెప్పింది నీకు హేళనగా ఉందా?" అని కసిరాడు. భార్య వెంటనే భర్తకు ఎక్కడ ఎక్కువ కోపం వస్తుందోననే భయంతో "ఏమండి ఆ ఫొటోలో ఉన్న అమ్మాయిని పెంచుకుందామా? అని అడిగింది, అప్పుడే అక్కడికి పరిగెత్తు కొచ్చిన పెద్ద కొడుకు నాన్న చేతిలో ఉన్న ఫొటోను లాక్కొని "నాన్నా నాన్నా ఫొటోలో మన తమ్ముడు చెల్లాయిలాగ ఎంతముద్దుగా ఉన్నాడో చూడు" అని చూపించాడు. కొంచెం కంగారు పడిన వెంకన్న "చాల బాగున్నాడు" అని చిరునవ్వు నవ్వాడు,

రాత్రి భోజనాలయిన తర్వాత భార్య భర్తతో "ఏమండి ఆ ఫొటోలో ఉన్న అమ్మాయిని పెంచుకుందామా? అని నవ్వింది, చూశారూ! కొడుకులైనా కూతుళ్ళైనా అంతా ఒకటేనండి ఎందుకండీ లేనిపోని తాపత్రయం" అని కమల అంటూంటే వెంకన్న పకపకనవ్వుతూ "ఇదిగో కమలా! ఒకటి, ఒకటి రెండు కాని మూడు కాకూడదు, నా మనసు మార్చుకున్నాను, మొన్న నా స్నేహితుడు, నాకంతా వివరించి చెప్పాడులే" అన్నాడు. కమలమ్మ తన భర్తలోని మార్పుకు ఎంతో సంతోషించింది. వెంకన్న అంతా తెలుసుకుని తన ప్రవర్తనకు కొంతబాధపడినా కొడుకైనా కూతురైనా వారేయని నరకంనుండి కాపాడేవారు వాళ్ళేనని భార్యకు చెప్పి చింతలేని కుటుంబంతో హాయిగా కాలం గడిపారు. *

ప్రకటన

వ్యాసరచన పోటి

నెహూర్ శతజయంతి సందర్భంగా "పండిత నెహూర్-ప్రజాశీకలు" అనే అంశంపై తెలుగులో వ్యాసరచన పోటి నిర్వహించ తలపెట్టాం. ఈ పోటీలో రాష్ట్రంలోని ఏకాలేజీ విద్యార్థియైనా పాల్గొనవచ్చును. వ్యాసం 5 పూర్తి సైజు పేజీలు మించరాదు. ఈ వ్యాసంతో కాలేజీ అధ్యాపకుని వద్ద నుండి 'విద్యార్థి సర్టిఫికేటు' జతపరచాలి. వ్యాసాలు చేరవలసిన ఆఖరి తేదీ. 1-11-89. 3 పుస్తక బహుమతులు, సంవత్సరంపాటు ఉచిత యోజన పత్రికల సరఫరా, మా పబ్లికేషన్స్ డివిజన్ తరపున యోగ్యతా పత్రాలు ఇవ్వబడతాయి. కవరుపైన 'నెహూర్ శతజయంతి' అని రాయాలి. 'ఎడిటర్' యోజన 'పబ్లిక్ గార్డెన్స్ హైద్రాబాద్' అనే చిరునామాకు పంపాలి. బాగున్న వ్యాసాలు యోజనలో యథాతథంగా ప్రచురిస్తాం. విద్యార్థులు స్పందించాలని మాఆకాంక్ష

—ఎడిటర్

యోజన జన్మదిన- నెహూర్ శతజయంతి నవంబరు ప్రత్యేక సంచిక

ప్రకటన రేట్లు

పూర్తి పేజీ	రూ. 1000
వెనుక కవరు పేజీ	రూ. 2000
రెండో కవరు పేజీ	రూ. 1000
మూడో కవరు పేజీ	రూ. 1600

చిన్న వ్యాపార సంస్థలకు అర్ధ పేజీ రూ. 500/-

కూచిపూడి నాట్యము- శాస్త్రీయ లక్షణాలు

కృష్ణాజిల్లా దివిసీమలోని ఒక చిన్న గ్రామము కూచిపూడి. ఇచ్చటి పండితులచేత ప్రచారము చేయబడినది కాబట్టి కూచిపూడి నాట్యము అని పిలువబడుతున్నది. ఒక్కసారి చరిత్ర లోనికి వెళితే మనకు మొదటిసారిగా మాచ్‌పల్లి కైఫియత్ (1502)లో ఈ ప్రస్తావన వున్నది. అప్పటికే అది బహుళ ప్రజాదరణ పొందినది.

ఆంధ్రుల ఆత్మరూప సంపద అయిన కూచిపూడి నాట్యము భారతదేశమందే కాక యావత్ ప్రపంచమంతటా విశేషమైన మన్ననలను పొందినది. ఏ ఇతర నాట్యకళకు లేని కొన్ని ప్రత్యేక లక్షణాలతో శోభిల్లే కూచిపూడి నాట్యము 1928 ముందు వరకు కేంద్రప్రభుత్వము జానపద కళగానే భావిస్తూ వచ్చింది. అప్పటికే భరతనాట్యము కథాకళి, మణిపురి వంటి నృత్య సాంప్రదాయాలు లాక్షణిక నాట్యాలుగా చలామణి అవుతుండేవి. ఇది రుక్మిణి అరండెల్, ఉదయశంకర్, ఠాగూర్ వంటి మహనీయుల కృషి ఫలితము. కాని కూచిపూడికి అప్పటివరకు ఆ విధమైన ప్రోత్సాహము లేకపోయింది. ఈ పరిస్థితులలో 1958లో కేంద్ర సంగీత నాటక అకాడమీవారు ఢిల్లీలో ఏర్పాటు చేసిన నృత్య నదస్సులో శ్రీ విస్సా అప్పారావు వంటి విద్వాంసులు చేసిన ప్రసంగ వ్యాస ఫలితంగా శ్రీ నటరాజ రామకృష్ణగారు ఏర్పాటు చేసిన నాట్య ప్రదర్శనల వలన ఆ తరువాత కొద్ది కాలానికే కూచిపూడి నాట్యాన్ని లాక్షణికమైనదిగా ప్రభుత్వం గుర్తించుట జరిగినది. ఇంత జరిగిన తరువాత కూడా కొందరు ఈ నాట్యాన్ని జానపదమైనదిగాను, పూర్తి శాస్త్రీయత లేనిదిగాను భావించడం జరుగుతుంది. ఇప్పుడు కూచిపూడి నాట్యములోని నశాస్త్రీయతను పరిశీలిద్దాం.

భారతదేశములో అత్యంత ప్రాచీనాలంకారిక గ్రంథం భరతముని ప్రణీతమైన నాట్యశాస్త్రము. ఈ గ్రంథ రచనా కాలముపై భిన్నాభిప్రాయములున్నప్పటికీ క్రీస్తుపూర్వము 200 నుండి క్రీ.శ. 200 మధ్య కాలమని బహుజనాభిప్రాయము. భారతీయ నాట్యవేత్తలు ప్రామాణికంగా పరిగణించే ఈ లాక్షణిక గ్రంథరాజములో చెప్పబడిన నియమ నిబంధనలను కూచిపూడి నాట్యానికి అన్వయించి చెప్పవచ్చు.

'భరతముని' బ్రహ్మ ద్వారా పంచమవేదమైన నాట్యవేదము పొంది ఇంద్ర సభలో అమృతమథనం అనే నృత్య నాటికను ప్రదర్శించినట్లు ప్రస్తావన ఉంది. ఇప్పటి సాంప్రదాయ కూచిపూడి నృత్య నాటికలు ఖచ్చితంగా దీనినే పోలి వుంటాయి. నాట్యశాస్త్రములో వివరింపబడిన పూర్వ రంగము, అంటె నాట్య ప్రయోగము నిర్విఘ్నంగా విజయవంతం కావటానికి ప్రయోగించవలసిన ఆయిదు అంశములు అవి: రంగపూజ, పతాక స్థానక, నందిస్తుతి, పారిపార్శ్వక, కుటిలిక మొదలగునవి, కూచిపూడి నాట్యములో అనాదిగా ప్రదర్శింపబడుతూ వచ్చినవి. ప్రదర్శనకు ముందు పూర్వరంగ ప్రయోగము తప్పనిసరి. అంతేకాక నాట్యశాస్త్రములో చెప్పబడిన పాద విన్యాసము ఉద్ఘటిక సమ, అగ్రతల సంచార, అంచిత, కుంచిత, సూచి, ప్రదర్శితమవుతాయి. కరణ, చారి, మండలాలు ప్రామాణిక గ్రంథాలలో చెప్పబడిన సంయుత అసంయుత హస్తాలు కూచిపూడి నర్తకులు ప్రదర్శిస్తారు. నవరస పోషణ, స్థాయి, వ్యభిచారి భావములు చక్కగా ఆచరించబడతాయి. మరొక ముఖ్య విషయము చతుర్విధాభినయము, మరే ఇతర నృత్య సాంప్రదాయములోను కనిపించని వాచికాభినయము ఒక్క కూచిపూడి సాంప్రదాయంలోనూ, తూర్పు భాగవత సాంప్రదాయములోను మాత్రమే కనిపిస్తుంది. లాక్షణికమైన ఆంగిక, వాచిక, సాత్విక, ఆహార్య అభినయాలకు కూచిపూడి నాట్యము దర్పణం పడుతుంది. అలాగే నాట్యశాస్త్రము అభినయ దర్పణములోని నాట్య నిర్వచనాలుకూడా కూచిపూడి నాట్యానికి చక్కగా వర్తిస్తాయి. నాట్య శాస్త్రములో కనిపించే వృత్త నాట్యాలు ఆ తరువాత 'అభినయ దర్పణం'లో చెప్పబడిన నృత్యం ఇవి మూడు కూచిపూడి సాంప్రదాయంలో కనిపిస్తాయి.

కూచిపూడి నాట్యంలోగాని, అభినయంలోగాని సంగీతంలోగాని ఖచ్చితమైన నియమ నిబంధనలు, ఉత్కృష్టమైన సాంప్రదాయం ఉంటాయి. అయితే కూచిపూడి నాట్యాన్ని మొదటినుంచే ఆదరిస్తూ వచ్చింది ప్రజలే. ప్రజలమధ్య సాంప్రదాయం కావటం వలన అందరికీ అర్థంఅయ్యే రీతిలో కేవలం 'నాట్యధర్మి' కే అంకితం కాకుండా 'లోక ధర్మి'ని కూడా అనుసరించింది. అందుకే పండిత, పామరులందరికీ అత్యంత ఆకర్షణీయమైంది. కూచిపూడికి తలమానికమైన భామాకలాపం. 'ధనంజయుని' 'దశరూపకంలో' ఒకటైన 'పీధి' అనే పద్ధతికి దగ్గరగా ఉంటుంది. జదవర్ణన, లేఖ అలాగే గొల్ల కలాపంలోని వేదాంతం రహస్యం వారి పాండితీ ప్రకర్షను సాటి చెపుతుంది. కూచిపూడి నాట్యాచార్యులు వేదాంత, అలంకారిక, వ్యాకరణ, యోగ, మంత్ర తంత్ర శాస్త్రాలలో ఉద్దండపండితులు. ప్రసిద్ధమైన పౌరాణిక కథ, సంగీతం, చతుర్విధాభినయాలు నాట్య నృత్త నృత్య సమాహారమైన కూచిపూడి నాట్యం అత్యున్నత లాక్షణిక కళాస్వరూపం. భారతీయ నాట్య సాంప్రదాయాలకే తలమానికం.

నర్తకుడు/నర్తకి న్యాయంగా పాడుట, హస్తాలతో అర్థం ప్రదర్శించుట, కళ్ళలో భావాలు పలికించుట, పాదవిన్యాసంతో తాళాన్ని ఆచరించుట కూచిపూడి నాట్యకళలో ప్రతిబింబిస్తుంది.

ఇన్ని శాస్త్రీయ లక్షణాలను పుణికి పుచ్చుకున్న కూచిపూడి నాట్యము అత్యున్నత లాక్షణిక కళారూపమని నిస్సందేహంగా చెప్పవచ్చు. *

యోజన క్విజ్

—అరుణ కె.

ప్రశ్నలు :

1. భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్ ఏ ప్రాజెక్టు మీద కట్టబడింది?
2. భారతదేశంలో మైకా ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం పేరు?
3. విటమిన్ 'సి'కి గల ఇంకోపేరు ?
4. "యాన్ ఐడియలిస్ట్ వ్యూ ఆఫ్ లైఫ్"అనే పుస్తక రచయిత పేరు?
5. అలెక్జాండర్, పురుషోత్తముల మధ్య యుద్ధము ఏ సంవత్సరములో జరిగినదో చెప్పగలరా?
6. శుంగ వంశ స్థాపకుని పేరు ?
7. మార్కోపోలో ఏ సంవత్సరములో భారతదేశాన్ని సందర్శించెను?
8. బెంగాల్ విభజన జరిపినది ఎవరు ? ఏ సంవత్సరములో?
9. ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా వ్యవహరించగల గరిష్ట కాల పరిమితి ఎంత?
10. 1885లో మొదటి భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం ఎక్కడ నిర్వహించబడింది?
11. భారతదేశ జాతీయాదాయంలో ఎక్కువ వాటాను ఏ రంగం సమకూర్చుతున్నది?
12. ఎక్కువ మందికి ఉద్యోగాలిస్తున్న భారత ప్రభుత్వ సంస్థ ఏది ?
13. ఒలింపిక్స్‌లో వాలీబాల్ ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు?
14. ఒకే మ్యాచ్‌లో 10 గోల్స్ చేసిన భారత హాకీ క్రీడాకారు డెవరు? ఏ ఒలింపిక్స్‌లో?
15. మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో అత్యధిక స్వర్ణ పథకాలు సాధించిన దేశం ఏది ?

జవాబులు

1. కావేరీ 2. బీహార్ 3. ఆస్కార్బిక్ యాసిడ్
4. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 5. క్రీ.పూ. 326వ సంవత్సరంలో 6. పుష్యమిత్ర శుంగుడు 7. 1453వ సంవత్సరంలో
8. లార్డ్‌కర్జన్, 1906వ సంవత్సరంలో 9. 6 నెలలు
10. బొంబాయి 11. వ్యవసాయ రంగం 12. భారత రైల్వే సంస్థ 13. 1984వ సంవత్సరంలో 14. రూప్‌సింగ్, 1932 ఒలింపిక్స్‌లో. 15. రష్యా.

మీకు తెలుసా ?

—శశి

ప్రభుత్వ రంగ ఇనుము ఉక్కుగనుల శాఖ సంస్థలు:

1. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ :

   భిలాయి (మధ్యప్రదేశ్) బొకారో (బీహారు) దుర్గాపూర్ (పశ్చిమబెంగాల్) రూర్కెలా (ఒరిస్సా) బర్నపూర్ (పశ్చిమబెంగాల్)

2. విశ్వేశ్వర ఐరన్ అండ్ స్టీల్ లిమిటెడ్, భద్రావతి (కర్నాటక)

3. స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్, పాల్వంచ ఆం.ప్ర.

4. కుద్రేముఖ్ ఐరన్ ఓర్ కంపెనీ లిమిటెడ్, బెంగుళూర్

5. మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ : నాగపూర్ (మధ్యప్రదేశ్).

6. భారత రిఫ్రాక్టరీస్ లిమిటెడ్ : బొకారో, (బీహార్)

7. నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ : హైదరాబాద్ (ఆం. ప్ర.)

8. మెటల్ స్క్రాప్ ట్రేడ్ కార్పొరేషన్, కలకత్తా.

9. ఫెర్రో స్క్రాప్ నిగమ్ లిమిటెడ్,భిలాయి (మధ్యప్రదేశ్)

10. మెటలర్జికల్ అండ్ ఇంజనీరింగ్ కన్‌సల్టెంట్స్ ఇండియా రాంచి, (బీహార్)

11. విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు, విశాఖపట్నం. (రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్)

12. నీలాచల్ ఇస్పాట్ నిగమ్, ఒరిస్సా, భువనేశ్వర్.

13. విజయనగర్ స్టీల్ లిమిటెడ్, కర్నాటక.

14. హిందుస్థాన్ స్టీల్ వర్క్స్ కనస్ట్రక్షన్ లిమిటెడ్, కలకత్తా.

    ప్రైవేటు రంగం,

    టాటా ఐరన్ అండ్ స్టీల్ లిమిటెడ్. జంషడ్‌పూర్, (బీహార్)

యోజన సమాచార్

—వై. బుచ్చిరాజు

నగరపాలిక

మన ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఇటీవల చేపట్టిన చారిత్రాత్మక, వినూతనమైన పథకాలలో ముఖ్యంగా పంచాయితీరాజ్ బిల్లు, నెహ్రూ మరియు జవహర్ రోజ్‌గార్ యోజన, వీటితోపాటుగా నగర పాలన పటిష్ట పర్చడానికి ఉద్దేశించిన "నగరపాలిక బిల్లు" ముఖ్యమైనవి.

నగరాల్లోని పేద ప్రజ అభివృద్ధి కార్యక్రమాలలో నేరుగా పాలుపంచుకోవడానికి, బడుగు వర్గాలవారు తమతమ హక్కులను సక్రమంగా వినియోగించుకోవడానికి ఈ నగర పాలిక బిల్లు నిర్దేశింపబడినది. దీనివలన నగర పాలికలకు కేంద్ర ప్రభుత్వమే నిధులను నేరుగా మంజూరు చేసే వీలుంది.

దశాబ్దాల తరబడి దేశంలోని రాష్ట్రాలన్నీ కూడా, నగర పాలిక సంస్థల ప్రయోజనాలను కాపాడడంలో మొత్తం మీద విఫలమయ్యాయని చెప్పుకోవచ్చు. వాటికి కావలసిన నిధులను సమకూర్చే విషయంలో నైతేనేమి, నగర ప్రజలకు కావలసిన కనీసావసరాలు తీర్చడంలో నైతేనేమి, ఆశించిన ఫలితాలు కొరవడ్డాయి.

స్థానిక సంస్థలకు తగినన్ని అధికారాలు ఇవ్వడానికి, రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడానికి రాజ్యాంగ సవరణ చేయ సంకల్పించారు. ఈ విషయమై జాతీయ స్థాయిలో వివిధ వర్గాల వారితో సమాలోచన చేసిన పిమ్మట మన ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ 65వ రాజ్యాంగ సవరణ బిల్లు "నగరపాలికబిల్లును" పార్లమెంటులో ప్రవేశ పెట్టారు. ఈ నగర పాలక బిల్లును ప్రవేశపెడుతూ శ్రీ రాజీవ్‌గాంధీ "ఈ బిల్లు ప్రయోజనాలు సమాజంలోని క్రింది స్థాయివరకూ చేరి, మధ్యదళారీల ప్రమేయం లేకుండా మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూకన్న 'ప్రజలకే పట్టం' అన్న కలను నెరవేరుస్తుందని చెప్పారు.

ఇది అమలు జరిగిననాడు దేశమంతటా సుమారు ఏడు లక్షల మంది కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు క్రింది స్థాయినుండి చట్టబద్ధమైన నిర్ణయాలు తీసుకుని ప్రజా సంక్షేమం కోసం పాటుబడేందుకు అవకాశం లభిస్తుంది. దీనివలన ప్రస్తుతం నగరాల్లో పెరిగిపోతున్న విపరీతమైన జనాభావల్ల ఎదురయ్యే సమస్యలకు సమాధానం లభిస్తుంది.

3 లక్షల జనాభా పైబడి వున్నచోట వార్డు ఛైర్మన్‌లతో ప్రాంతీయ కమిటీలను ఏర్పాటు చెయ్యడం, అలాగే లక్ష-మూడు లక్షల మధ్య జనాభా వున్న నగరాల్లో ప్రత్యక్ష ఎన్నికల ద్వారా వార్డు కమిటీలను నియమించడం జరుగుతుంది. దీనివలన సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలనే ఆసక్తిగల ప్రజలకు వారి వారి ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడే అవకాశం లభిస్తుంది.

ప్రతీ 5 సంవత్సరాలకోసారి తప్పనిసరిగా ఎన్నికలు జరగటమే కాకుండా ఏకారణం వల్లనైనా ముందుగా రద్దయిన సంస్థలకు తిరిగి ఆరు నెలలలో ఎన్నికలు జరిపించడానికి రాజ్యాంగం వీలు కలిగిస్తుంది.

మునిసిపాలిటీలను రెండు అంచెల వ్యవస్థగాను, కార్పొరేషనును మూడు అంచెల వ్యవస్థగాను రూపుదిద్దుతారు. షెడ్యూలు కులాలవారికి, షెడ్యూలు తెగలవారికి, మహిళలకు ఎన్నికలలో సముచిత స్థానం కల్పిస్తారు. ఇంతేకాకుండా నగర పాలికలకు, పంచాయితీలకు మధ్య సత్సంబంధాల కోసం సమన్వయ సంఘాలను ఏర్పరుస్తారు. ఈ కార్యక్రమాలవల్ల ప్రజాస్వామ్యం పటిష్ట మవడమే కాకుండా అట్టడుగు స్థాయిన త్వరిత గతిని దేశం అభివృద్ధి చెంది ప్రగతిపథంలో పయనించడానికి దోహదపడుతుంది. *

Published by Dr. S.S. Shashi, Director, Publications Division, Ministry of Information & Broadcasting Government of India, Patiala House, New Delhi, Edited by Mandalika Venkateswarlu and Printed at Suneeta Art Printers, Punjagutta Hyderabad Phone : 223283; Editorial office : Behind Photo Art Gallery, Public Gardens, Hyd-500 004. Phone : 236579.